www.vishalabharati.com
epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్
09.01.2024
సంపుటి:2 సంచిక:80

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక



## సంక్షేమ కార్యక్రమాలను ఆపితే, ప్రభుత్వాన్ని ఎండగడతాం

- దళిత బంధు లబ్ధిదారుల అకౌంట్లను ఫ్రీజ్ చేస్తున్నరు
- గృహలక్ష్మి పథకాన్ని అన్యాయంగా రద్దు చేసిండ్రు
- పేద ప్రజల సంక్షేమ పథకాలను రద్దు చేయడం దుర్మార్గం
- ఆయా పథకాల లబ్ధిదారులకు అండగా బీఆర్ఎస్ ఉంటది
- భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

పేద ప్రజల కోసం గత ప్రభుత్వం ప్రారంభించిన సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ రద్దు చేస్తే ప్రధాన ప్రతిపక్షంగా తమ బాధ్యత నిర్వహిస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగడతామన్నారు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారకరామారావు తెలిపారు. 50 సంవత్సరాల పాటు అధికారం వెలగబెట్టిన కాంగ్రెస్ పార్టీ గతంలో ఎన్నడూ కూడా పేద ప్రజల కోసం విప్లవాత్మకమైన, వినూత్నమైన కార్యక్రమాలను అమలు చేసేందుకు కూడా ఆలోచన చేసే సహాసం చేయలేదన్న కేటీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన దళిత బంధు, గృహలక్ష్మి, బీసీ బందు, గొర్రెల పంపిణీ వంటి కార్యక్రమాల అమలును నిలిపివేసే కుట్రను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు.

దశాబ్దాల పాటు కాంగ్రెస్ పాలనలో ఆర్థిక స్వావలంబనకు, అభివృద్ధికి నోచుకోలేని దళిత కుటుంబాల అభివృద్ధి కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా దళిత బంధు కార్యక్రమాన్ని తాము ప్రారంభించామన్నారు. దళితులను కేలం ఓటు బ్యాంకుగా చూసిన కాంగ్రెస్, ఎన్నికల సందర్భంగా దళిత బంధును

..మిగతా 2 లో



# గ్యారంటీల అమలుకు కేబినెట్ సబ్ కమిటీ

- కమిటీ చైర్మన్‌గా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు
- ఆరు గ్యారంటీలపై సుదీర్ఘంగా సీఎం సమీక్ష
- 1.5 కోట్ల దరఖాస్తులు వచ్చాయని వెల్లడి
- వంద రోజుల్లో అమలు చేస్తామన్న మంత్రి 'పొంగులేటి'

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

ప్రజాపాలన హామీల అమలు కోసం కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ సబ్ కేబినెట్ సబ్ కమిటీకి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చైర్మన్‌గా ఉండనున్నారు. కమిటీలో సభ్యులుగా మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉంటారు. ప్రజలకు ఆరు గ్యారంటీలను చేరువ చేయడం, అర్హులకు పథకాలు అందించడం కోసం ఈ కమిటీ అధ్యయనం చేయనుంది. ప్రజాపాలన కార్యక్రమంపై సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సోమవారం సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు, అన్ని శాఖల ఉన్నతాధికారులు, ప్రజాపాలన నోడల్ ఆఫీసర్లు పాల్గొన్నారు. ఈ రివ్యూలో సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు. ప్రజాపాలన అప్లికేషన్ల డేటా ఎంట్రీలో తప్పులు లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ నెలాఖరు వరకు డేటా ఎంట్రీ పూర్తిచేస్తామని అధికారులు సీఎంకు తెలిపారు. మీటింగ్

..మిగతా 2 లో



### కనీసం12 ఎంపీ సీట్లు గెలువాల్సిందే..

- పార్టీ నేతలు టార్గెట్‌పెట్టుకుని పనిచేయాలి
- ఐదు ఉమ్మడి జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు, నేతలతో భేటీ
- ఎన్నికల్లో సత్తా చాటేలా సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం
- జనవరి 26 తర్వాత జిల్లాల పర్యటనకు వస్తానని వెల్లడి
- తొలి పర్యటన ఆదిలాబాద్‌జిల్లా ఇంద్రవెల్లి నుంచే..!

..మిగతా 2 లో



## ఎఫ్‌సీఐ కి బియ్యం పంపిణీ స్పీడప్ చేయాలి

- ఈ నెల 31 లోగా టార్గెట్ కంప్లీట్ చేయాలి
- పీడీఎస్ బియ్యం అక్రమ తరలింపుపై చర్యలు
- కలెక్టర్లు, సివిల్ సప్లై ఆఫీసర్లకు మంత్రి ఉత్తమ్ ఆదేశం
- సీఎస్ శాంతికుమారితో కలిసి వీడియో కాన్ఫరెన్స్

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

జనవరి 31లోగా భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) బియ్యం పంపిణీని స్పీడప్‌చేయాలని పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆయన సీఎస్‌శాంతి కుమారి, సివిల్‌సప్లై కమిషనర్ డీఎస్ చౌహాన్, ఇతర ముఖ్య అధికారులతో కలిసి సెక్రటేరియట్‌లోని తన ఆఫీస్ నుంచి కలెక్టర్లు, సివిల్‌సప్లై , ఎఫ్‌సీఐ ఆఫీసర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కస్టమ్ మిల్లింగ్( సీఎంఆర్) ను వేగవంతం చేయడంపై ఫోకస్ చేయాలని రైస్ మిల్లర్ల ద్వారా బియ్యం ఎఫ్‌సీఐకి అందజేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ నుంచి ఎఫ్‌సీఐకి పెండింగ్‌లో ఉన్న కస్టమ్ మిల్లింగ్ బియ్యంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల ఢిల్లీ పర్యటనలో అక్కడ కేంద్ర ప్రభుత్వ అధికారులు పెద్ద మొత్తంలో బియ్యం కేటాయింపులు అడిగారని, అయితే డెలివరీలలో పని తీరు తక్కువగా ఉందని



ఫిర్యాదు చేశారని వివరించారు. పౌర సరఫరాల సంస్థ జనవరి 31 నాటికి 7.83 లక్షల మెట్రిక్ టన్నుల వానాకాలం బియ్యం యాసంగి సీజన్‌కు 35 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరాలో ఆలస్యం జరగకూడదని అధికారులను ఆదేశించారు. దీని కోసం తెలంగాణ మిల్లర్లందరూ రాబోయే రోజుల్లో దాదాపు 42 లక్షల మెట్రిక్

..మిగతా 2 లో



## కాంగ్రెస్, బీజేపీ మధ్య పోటీ బీఆర్ఎస్ పోటీలోనే ఉండదు

- ఆ పార్టీని జనం మరిచిపోయారు
- 22న ప్రతి ఇంటా రామజ్యోతి వెలగాలి
- తెలంగాణలో మెజార్టీ ఎంపీలు మేమే గెలుస్తాం
- బీజేపీ స్టేట్ చీఫ్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్ అన్నదే తమ నినాదం అని బీజేపీ స్టేట్ చీఫ్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్యే ప్రధాన పోటీ ఉంటుందని చెప్పారు. అయోధ్యలో జరగబోయే రామ మందిర ప్రారంభోత్సవం కోసం యావత్ ప్రపంచమే ఎదురుచూస్తోందని చెప్పారు. తెలంగాణలో మెజార్టీ ఎంపీలను బీజేపీయే గెలుచుకుంటుందన్నారు. 22న ప్రతి ఇంటా రామజ్యోతి వెలగాలని చెప్పారు. తాము గతంలో ఎప్పుడూ బీఆర్ఎస్ పార్టీతో కలవలేదని.. ఆ అవసరం కూడా తమకు లేదన్నారు. పార్లమెంటు ఎన్నికలపై సోమవారం ఆయన పార్టీ నేతలతో సమావేశమయ్యారు. అనంతరం మాట్లాడుతూ బీఆర్ఎస్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇక తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్, కేసీఆర్ అవశ్యకత లేదని, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ కేవలం కాంగ్రెస్, బీజేపీ మధ్యే ఉంటుందని చెప్పారు.14 నుంచి 22 వరకు అన్ని దేవాలయాల్లో

..మిగతా 3 లో



## అయోధ్యకు@ 7000 మంది

- దేశవ్యాప్తంగా సుమారు 4,000 మంది సాధువులు
- అన్ని పార్టీల రాజకీయ నేతలు, సెలబ్రిటీలు
- విదేశీయులు 50 మంది
- అందరిని స్వయంగా ఆహ్వానిస్తున్న ట్రస్ట్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

అయోధ్య రాములవారి ప్రాణప్రతిష్ఠకు సమయం ఆసన్నమైంది. వేడుకకు సంబంధించిన ఆహ్వాన పత్రికల పంపిణీని శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ వేగవంతం చేసింది. ప్రతి ఒక్క అతిథి వద్దకు తమ ప్రతినిధులు స్వయంగా వెళ్లి ఆహ్వాన పత్రిక అందజేస్తున్నట్లు ట్రస్ట్ వర్గాలు వెల్లడించాయి. తమ ప్రతినిధులతో పాటు భారీ సంఖ్యలో ఉన్న వాలంటీర్లు ఈ కార్యక్రమంలో భాగం పంచుకున్నట్లు తెలిపాయి. రాష్ట్రీయ స్వయం

..మిగతా 2 లో

## టీడీపీకి కేశినేని శ్వేత రాజీనామా

- పార్టీయే మమ్మల్ని కాదనుకుంది
- లోకేశ్ కు తెలివి ఉందా?
- కేశినేని శ్వేత కామెంట్స్



..మిగతా 3 లో

## మాట ఇచ్చినం.. నిలబెట్టుకుంటున్నం

### హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

- పాలకుర్తిలో స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ కు భూమి పూజ
- పోజరైన పలువురు ప్రభుత్వ విభాగాల అధికారులు, ఎమ్మెల్యేలు
- 74 ఎకరాల్లో అన్ని వసతులతో శిక్షణా కేంద్రం
- త్వరలోనే నిర్మాణం పూర్తి చేసి ప్రారంభిస్తామని వెల్లడి

..మిగతా 2 లో



# సంక్షేమ కార్యక్రమాలను ఆపితే, ప్రభుత్వాన్ని ఎండగడతాం

మొదటిపేజీ తరువాయి

10 లక్షల నుంచి 12 లక్షలకు పెంచుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ , దాన్ని మరిచిపోయిందన్నారు. ఇప్పటికే ఎంపిక చేసిన దళిత బంధు లబ్ధిదారులను అనేక ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు.

దళిత బంధు కోసం లబ్ధిదారులు బ్యాంకుల్లో ప్రారంభించిన బ్యాంకు అకౌంట్లను ప్రభుత్వం ఫ్రీజ్ చేస్తుందన్నారు. దీంతోపాటు గొర్రెల పంపిణీ కోసం తమ వాటాలుగా డీడీలు కట్టిన వారిని పట్టించుకోవడం లేదన్నారు. నియోజకవర్గానికి మూడు వేల మందికి గృహలక్ష్మి పథకాన్ని అమలు చేయడంలో భాగంగా తమ ప్రభుత్వం లబ్ధిదారులను గుర్తించి వారికి అవసరమైన ప్రొసీడింగ్స్ ని అందించిన తర్వాత, కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని రద్దు చేసిందని కేటీఆర్ మండిపడ్డారు. ఈ విధంగా పేదలు దళితులు, బీసీల ప్రయోజనాలను దెబ్బకొట్టేలా కాంగ్రెస్ పార్టీ కుట్ర చేస్తే ప్రధాన ప్రతిపక్షంగా వారికి అండగా నిలుస్తామన్నారు.

కేవలం ఎన్నికల కోసం అడ్డగోలుగా వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు శ్వేత పత్రాలు, అప్పుల పేరుతో నాటకాలు ఆడుతుందన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అసెంబ్లీ సభసాక్షిగా నిరుద్యోగ భృతికి కాంగ్రెస్ హామీ ఇవ్వలేదని అబద్ధాలు చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. ఎన్నికల్లో 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఈరోజు కేవలం 6 గ్యారెంటీల పేరుతో తప్పించుకోవడానికి చూస్తే ఊరుకునేదే లేదని కేటీఆర్ హెచ్చరించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేలా ప్రధాన ప్రతిపక్షంగా ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకువస్తామని కేటీఆర్ తెలిపారు.

గతంలో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎలాంటి లైన్లలో నిలబెట్టకుండానే ప్రజలకు అన్ని రకాల సంక్షేమ పథకాలను వారి ఇంటి ముందుకి తీసుకెళ్లి ఇచ్చిన పరిస్థితి ఉంటే, ఈ రోజు ప్రతి ఒక్క ప్రభుత్వ పథకానికి ప్రజలందరినీ లైన్లలో నిల్చోబెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు కేటీఆర్. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ప్రజలను ఇబ్బంది పెట్టేలా లైన్లో నిలబెడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అస్థవ్యస్థ పనితీరు, పరిపాలనను ఎప్పటికప్పుడు ఎండగట్టేలా పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో పనిచేస్తాయని తెలియజేశారు. ఈరోజు తెలంగాణ భవన్ లో జరిగిన నిజామాబాద్ లోక్ సభ సన్నాహక సమావేశంలో హాజరైన నాయకులను పార్టీ శ్రేణులను ఉద్దేశించి కేటీఆర్ ప్రసంగించారు.

# ఎఫ్ సీఐ కి బియ్యం పంపిణీ స్పీడప్ చేయాలి

మొదటిపేజీ తరువాయి

టన్నుల బియ్యాన్ని డెలివరీ చేయాల్సి ఉంటుందని ఆయన అన్నారు.

రైతుల నుంచి వరి ధాన్యాన్ని సేకరించి మిల్లర్లకు అందించేందుకు పౌరసరఫరాల సంస్థ రుణాలు తీసుకున్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఈ పెట్టుబడిని తిరిగి పొందడం అనేది మిల్లర్లు అవసరమైనంత నాణ్యతలో ఎఫ్‌సీఐ బియ్యాన్ని పంపిణీ చేయడంపై ఆధారపడి ఉంటుందని ఆలస్యం జరిగితే కార్పొరేషన్‌కు పెద్ద ఎత్తున నష్టాన్ని కలిగిస్తుందని అన్నారు. గత పదేండ్లలో రూ. 58,000 కోట్ల అప్పులు, రూ. 11,000 కోట్ల నష్టాల వల్ల సివిల్ సప్లై పై భారం పడిందని అన్నారు. ఆలస్యం చేయడం వలన అదనంగా దాదాపు రూ. 3,000 కోట్ల వార్షిక వడ్డీ భారం పడనుందని మంత్రి ఈ సందర్భంగా చెప్పారు. సకాలంలో బియ్యం పంపిణీ చేయకుండా మిల్లర్లు పెద్దఎత్తున నిల్వలు ఉంచుకోవడం వల్ల లాభం లేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

ఎఫ్‌సీఐకి నిర్ణీత పరిమాణంలో సీఎంఆర్ బియ్యాన్ని పంపిణీ చేయడంలో జాప్యం చేయడం వల్ల భవిష్యత్ లో తెలంగాణకు కేటాయింపులపై తీవ్ర పరిణామాలు ఉంటాయని మంత్రి హెచ్చరించారు. ఎఫ్‌సీఐ కి సకాలంలో బియ్యం పంపిణీ చేసేందుకు విధానాలను మెరుగుపరచాలని, ప్రక్రియను క్రమబద్ధీకరించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. జిల్లా కలెక్టర్లు, అధికారులకు విజ్ఞప్తి చేస్తూ, రైతులకు, రాష్ట్ర ఆర్థిక మరియు పౌర సరఫరాల కార్పొరేషన్ భవిష్యత్‌కోసం బియ్యం పంపిణీకి ప్రాధాన్యమివ్వాలని పిలుపునిచ్చారు. లక్ష్యం గడువుకు 21 రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున, లక్ష్యాన్ని సాధించడానికి రోజు వారీ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ఆయన ప్రతిపాదించారు. దీనికి తోడు పీడీఎస్ బియ్యం నాణ్యత లోపించడంపై ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం, రాష్ట్రాలు కిలో రూ.39కి కొనుగోలు చేసిన బియ్యాన్ని రీసైకిల్ చేయడం లేదా ఇతర అవసరాలకు మళ్లించడం జరుగుతోందని ఆయన గుర్తించారు. పీడీఎస్ బియ్యాన్ని 'పవిత్రమైనది' గా పేర్కొంటూ, పేదలను చేరుకోవడంలో మరియు వాణిజ్యీకరణను నిరోధించడంలో దాని ప్రాముఖ్యతను చెప్పారు. అధిక ధరలకు ఎగుమతి చేసేందుకు మిల్లర్లు పీడీఎస్ బియ్యాన్ని పాలిష్ చేసి రీసైక్లింగ్ చేస్తున్నారనే వార్తలను ప్రస్తావించగా, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బియ్యం సరఫరా విషయంలో ప్రతి జిల్లాలో ఇప్పటి వరకు ఏర్పాటు చేసుకున్న లక్ష్యాలు, సాధించిన విజయాలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్, ఇతర అధికారులు, జిల్లా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, తక్కువ కొనుగోళ్లు ఉన్న జిల్లాల్లోని కలెక్టర్లు ఎఫ్‌సీఐకి పంపిణీ చేసిన బియ్యం లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమైతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అయోధ్యకు@ 7000 మంది

మొదటిపేజీ తరువాయి

సేవక్ సంఘ్, విశ్వ హిందూ పరిషత్, సహా ఇతర అనుబంధ సంఘాలు ఆహ్వాన పత్రికల పంపిణీలో సాయం చేస్తున్నట్లు వివరించాయి. ఇప్పటికే అనేక మంది అతిథులు ఆహ్వాన పత్రికలు అందుకున్నట్లు చెప్పాయి.హిందీ, ఇంగ్లీష్ భాషల్లో ముద్రించే ఈ ఆహ్వాన పత్రికలో నూతనంగా నిర్మితమవుతున్న ఆలయం, రాముడి చిత్రాలు కనిపిస్తాయి. దీంతో పాటు రామ జన్మభూమి పోరాటంలో పాల్గొన్న ముఖ్యమైన వ్యక్తుల వివరాలతో కూడిన బుక్లెట్ను అందించనున్నారు. ఆలయ ట్రస్ట్ ఆహ్వానిత జాబితాలో సుమారు 7వేల మంది ఉన్నారు. వీరిలో క్రికెట్ దిగ్గజాలు సచిన్ తెందుల్కర్, విరాట్ కోహ్లీ, బాలీవుడ్ స్టార్ అమితాబ్ బచ్చన్, పారిశ్రామికవేత్తలు ముకేశ్ అంబానీ, గౌతమ్ అదానీ ఉన్నారు. "వివిధ రంగాలకు చెందిన వారిని ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నాం. అంతరిక్షం రంగం నుంచి కళలతో పాటు కొన్ని తెగలు, శిల్పులు, ఇతర రంగాల్లోని ప్రముఖులను పిలుస్తున్నాం." అని ట్రస్ట్ సీనియర్ సభ్యుడు తెలిపాడు.

**విదేశీ అతిథులకు స్వయంగానే ఆహ్వానం**

ఇప్పటికే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, అగ్ర నేత సోనియా గాంధీకి ఆహ్వాన పత్రికలు అందజేశారు ట్రస్టు ప్రతినిధులు. ఈ విషయాన్ని పార్టీ వర్గాలు సైతం ధ్రువీకరించాయి. వీరితో పాటు దేశవ్యాప్తంగా సుమారు 4,000 మంది సాధువులు, 50 మంది విదేశీయులను ఆహ్వానించనున్నారు. విదేశాల్లోని అతిథులకు సైతం స్వయంగా వెళ్లి ఆహ్వాన పత్రికలు ఇస్తామని ట్రస్ట్ సభ్యుడు తెలిపారు. భారత్లో ఉన్న విధంగానే విదేశాల్లోనూ తమ నెట్వర్క్ వ్యాపించిందని, ఇతర దేశాల్లో కూడా తమకు వాలంటీర్లు ఉన్నారని చెప్పారు. దీంతో ప్రతి ఒక్క అతిథికి డెలివరీ సర్వీస్ ద్వారా కాకుండా స్వయంగా వెళ్లి ఆహ్వాన పత్రికను అందజేస్తామన్నారు. భారత్ నుంచి విదేశాల్లోని వాలంటీర్లకు పత్రికలు పంపుతున్నామని, వారు అతిథుల వద్దకు స్వయంగా వెళ్లి అందజేస్తారని వివరించారు.

# నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చారు

**బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**




**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

32 మెడికల్ కాలేజీల బదులు 32 వాట్సాప్ ఛానెల్స్ పెడితే బాగుంటుందని కేటీఆర్ అన్నారని, కేటీఆర్‌కు ప్రజాస్వామ్యం పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతుందన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని అప్పుల మయం చేశారని విమర్శించారు. ప్రజలు బీఆర్ ఎస్ నేతలను బండ బూతులు తిడుతున్నారని, నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చారని మండిపడ్డారు. 30 రోజులు కాకముందే బుద్ధి లేనివాళ్లు ఓ బుక్ రిలీజ్ చేశారని, కేటీఆర్ మైండ్ సెట్ చిన్నగైంది. గతంలో మంచిగా ఉండేనన్నారు పొన్నం ప్రభాకర్ రెడ్డి. సామాన్యులు సెక్రటేరియట్ కు వస్తే చూసి ఓర్వలేక పోతున్నారని, ఐదు లక్షలతో ఇండ్లు ఇస్తాం. దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ అన్నారు. రాష్ట్ర గౌరవాన్ని మంట కలిపారని, బ్రీతింగ్ టైమ్ ఇవ్వాలన్నారు. ఎవరో చనిపోతే ఆటో డ్రైవర్ చనిపోతే కాంగ్రెస్ వల్లే ఆత్మహత్య చేసుకున్నాడని బీఆర్ ఎస్ ప్రచారం చేస్తున్నారని, అసత్య ప్రచారాలు చేసే మాజీ మంత్రులకు, ఇతరులకు హెచ్చరిక. కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మొరిగే కుక్కను చూసి మేం భయపడమని ఆయన వెల్లడించారు. ఉప సంఘంలో నిర్ణయం తీసుకుని విధి విధానాలు ప్రకటిస్తామన్నారు. గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా తయారు చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తప్పకుండ నెరవేర్చుతుందని హామీ ఇచ్చారు.

# మాట ఇచ్చినం.. నిలబెట్టుకుంటున్నం

## హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



- పాలకుర్తిలో స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ కు భూమి పూజ
- హాజరైన పలువురు ప్రభుత్వ విప్‌లు, ఎమ్మెల్యేలు
- 74 ఎకరాల్లో అన్ని వసతులతో శిక్షణా కేంద్రం
- త్వరలోనే నిర్మాణం పూర్తి చేసి ప్రారంభిస్తామని వెల్లడి

**పాలకుర్తి/తొర్రూర్, విశాల భారతి:**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చేందుకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, ఆమె అత్తా మామలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అడుగులు వేస్తున్నారు. ఎన్నికల హామీలో అతి ముఖ్యమైన 'హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్' నిర్మాణానికి సోమవారం భూమి పూజ చేశారు. తొర్రూరు మండలంలోని గుర్తూరు గ్రామంలో 74 ఎకరాల్లో నిర్మించతలపెట్టిన ఈ శిక్షణా కేంద్రం భూమి పూజకు డోర్నకల్, ఆలేరు ఎమ్మెల్యేలు, ప్రభుత్వ విప్‌లు రామచంద్రు నాయక్, బీర్ల ఐలయ్య, మునుగోడు, మహబూబాబాద్, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మురళీ నాయక్, నాగరాజుతో పాటు కాంగ్రెస్ నేతలు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, ఎర్రబెల్లి స్వర్ణ, సిరిసిల్ల రాజయ్య, డాక్టర్ లక్ష్మీనారాయణ తదితరులు హాజరయ్యారు.

**నైపుణ్యాల పెంపుతోనే ఉపాధి అవకాశాలు: ప్రభుత్వ విప్ లు రామచంద్రు నాయక్, బీర్ల ఐలయ్య**

యువత నైపుణ్యాలు పెంపొందించుకుంటే ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సాధించవచ్చని ప్రభుత్వ విప్ లు జాటోతు రామచంద్రు నాయక్, బీర్ల ఐలయ్యలు తెలిపారు. జీవితంలో ఆర్థికంగా నిలదొక్కుకోవాలంటే ప్రతి ఒక్కరూ ఏదో ఒక పని చేయాలన్నారు. ఖాళీగా కూర్చోకుండా స్వయం శక్తితో ఎదగాలని సూచించారు. కాలం చెల్లిన కోర్సులతో యువత సమయాన్ని, విద్యను వృథా చేయకుండా అధునాతన కోర్సుల్లో శిక్షణ కోసం చర్యలు తీసుకోవాలన్నారు. పాలకుర్తి యువతకు ఉపాధి కల్పించేందుకు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. యువతకు అవసరమైన కోర్సులను ఈ సెంటర్ లో అందించనున్నారని తెలిపారు.



**అత్తామామల నుంచి సేవాభావాన్ని అలవర్చుకున్నా: స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

తన అత్తామామలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి-, రాజేందర్ రెడ్డిల నుంచే తాను సేవాభావాన్ని అలవర్చుకున్నానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. వాళ్ల స్ఫూర్తి, సహకారంతోనే తాను రాజకీయాల్లోకి అడుగుపెట్టి ఎమ్మెల్యేగా గెలిచానని చెప్పారు. ఎన్నికల సమయంలో తాము ఇచ్చిన మాట ప్రకారం స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ కు అంకురార్పణ చేశామని, త్వరలోనే నిర్మాణం పూర్తి చేసి ప్రారంభిస్తామని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని, ఈ విషయంలో రాజీ పడేదిలేదని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆరు గ్యారంటీలు అందుతాయని ఎమ్మెల్యే అన్నారు.

**ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఏదైనా అనుకున్నరంటే చేస్తరు: ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి**

ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఒక్కసారి ఏదైనా చేయాలని నిర్ణయం తీసుకుంటే ఆ పని పూర్తయ్యే వరకు నిద్రపోరని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. పాలకుర్తి ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు స్కిల్ డెవలప్ మెంట్ నిర్మాణానికి పూజ చేయడం వారి సేవా గుణానికి నిదర్శనమని అన్నారు. ఇలాంటి కార్యక్రమంలో పాలుపంచుకోవడం తన అదృష్టమని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలోని యువత ఈ శిక్షణా కేంద్రాన్ని వినియోగించుకొని జీవితంలో ఎదగాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నేతృత్వంలో పాలకుర్తి మరింత అభివృద్ధి చెందాలని అన్నారు.

ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మాజీ సీఎం కేసీఆర్, పాలకుర్తి మాజీ ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావుపై సంచలన కామెంట్స్‌చేశారు. 'లక్ష కోట్ల అవినీతి సొమ్ము ఉండొచ్చు కేసీఆర్‌వద్ద.. ప్రజలు తల్చుకుంటే ఫార్మ్ హౌస్ దాటి రాలేని పరిస్థితి వచ్చింది. కేటీఆర్ అమెరికా, కవిత జైలుకు పోతరనుకున్నా.. పోలేదు.. రాబోయే రోజుల్లో ఇది జరిగి తీరుతుంది. పదేండ్లు దోచుకున్న సొమ్మును కాంగ్రెస్‌ప్రభుత్వం బయటకు తీస్తుంది. రూ. 500 లేని బీఆర్‌ఎస్‌నాయకులు రూ.500 కోట్లు సంపాదించారు. మునుగోడులో నన్ను ఓడించేందుకు ఎర్రబెల్లి దయాకర్ రావు కుట్ర చేశాడు. ఎర్రబెల్లికి రిటర్న్ గిఫ్ట్ ఇస్తా.. దయాకర్ రావు ఖబర్దార్, రిటైర్డ్‌అయి వెళ్లిపో..' అని రాజగోపాల్‌రెడ్డి హితవు పలికారు.



**ఏడాదికి 15 వేల మందికి పైగా ఉపాధి కల్పిస్తాం : ఝాన్సీ రాజేందర్ రెడ్డి**

హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ద్వారా ఏడాదికి 15 వేల మందికి పైగా యువతీయువకులకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తామని ట్రస్ట్ చైర్ పర్సన్ , కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. మొత్తం 10 రంగాల్లో 45 విభాగాల్లో శిక్షణ ఇస్తామని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం లోని యువతను ఉత్తమ మానవ వనరులుగా తయారు చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. తాము అమెరికాలో ఉన్నా తమ మనసు మాత్రం ఎప్పుడూ పాలకుర్తి ప్రజల చుట్టే తిరిగేదని, ఇక్కడి ప్రజలకు ఏదైనా మంచి చేయాలనే ఆలోచన నుంచే ఈ సెంటర్ కు పునాదులు పడ్డాయని అన్నారు. పాలకుర్తి ప్రజల సంక్షేమం, అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తామని చెప్పారు.







# గ్యారంటీల అమలుకు కేబినెట్ సబ్ కమిటీ

మొదటిపేజీ తరువాయి

అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఆరు గ్యారంటీల అమలుకు కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. ప్రస్తుతం 30 వేల మంది ఆపరేటర్లతో ఈ అప్లికేషన్ల డేటా ఎంట్రీ జరుగుతోందన్నారు. ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని ఎన్నికల్లో చెప్పామన్నారు. 40 రోజుల్లో నెరవేరుస్తామని ఎక్కడా చెప్పలేదన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు సీఎం రేవంత్ రెడ్డి కేబినెట్ సబ్ కమిటీ నియమించారన్నారు. అభయహస్తం హామీలకు సంబంధించి 1.05 కోట్ల దరఖాస్తులు వచ్చాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని అధికారులు విజయవంతంగా పూర్తి చేశారన్నారు. ప్రతి గ్రామం నుంచి దరఖాస్తులు స్వీకరించినట్లు చెప్పారు.

**కనీసం12 ఎంపీ సీట్లు గెలువాల్సిందే..**

- పార్టీ నేతలు టార్గెట్‌పెట్టుకుని పనిచేయాలి
- ఐదు ఉమ్మడి జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు, నేతలతో భేటీ
- ఎన్నికల్లో సత్తా చాటేలా సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం
- జనవరి 26 తర్వాత జిల్లాల పర్యటనకు వస్తానని వెల్లడి
- తొలి పర్యటన ఆదిలాబాద్‌జిల్లా ఇంద్రవెల్లి నుంచే..!

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎక్కువ ఓట్లు సాధించేలా కృషి చేయాలని పార్టీ నేతలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు కనీసం 12 స్థానాలకు తగ్గకుండా గెలిచేలా కార్యాచరణతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు ఉమ్మడి జిల్లాల ఇన్ చార్జి మంత్రులు, ఎమ్మెల్యేలతో ఎంసీహెచ్‌ఆర్‌డీలో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, మహబూబ్‌నగర్, హైదరాబాద్ జిల్లాల నేతలతో భేటీ అయిన సీఎం.. తాజా పరిస్థితులపై సమీక్షించారు.

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపునకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. జనవరి 26వ తేదీ తరువాత జిల్లాల పర్యటనకు వెళ్లనున్నట్లు చెప్పారు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలో తొలి సభ ఉంటుందన్నారు. గతంలో పీసీసీ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత ఇంద్రవెల్లిలో జరిగిన తొలి సభలో పాల్గొన్నట్లు సీఎం గుర్తు చేశారు. ఇదే మాదిరిగా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక తొలి సభ మళ్లీ ఇంద్రవెల్లిలోనే నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. అక్కడ అమరుల స్మారక స్మృతి వనం శంకుస్థాపన కోసం ఏర్పాట్లు చేయాలని ఆదిలాబాద్ నేతలకు ఆయన సూచించారు. ఇంద్రవెల్లిలోని అమరుల కుటుంబాలను గుర్తించి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధి బాధ్యతలు ఉమ్మడి జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు తీసుకుంటారని సీఎం తెలిపారు. సంక్షేమం, అభివృద్ధిలో అందరూ భాగస్వాములేనన్నారు. తాను గత ప్రభుత్వ హయాంలోని ముఖ్యమంత్రిలా కాదని.. జనవరి 26వ తేదీ తరువాత ఎమ్మెల్యేలందరికీ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. వారానికి మూడు రోజులు సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు సచివాలయంలో ఎమ్మెల్యేలకు అందుబాటులో ఉండనున్నట్లు చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని నేతలకు సీఎం సూచించారు.

**'బిల్ట్' మిల్లు పునరుద్ధరించాలి:ఫిన్ క్వెస్ట్, ఐటీసీ ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి**



విశాల భారతి, స్టేట్‌బ్యూరో: ములుగు జిల్లా కమలాపురంలో బల్లాపూర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (బిల్ట్) కంపెనీ పునరుద్ధరణపై సీఎం రేవంత్‌రెడ్డి సీనియర్ ఆఫీసర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ మిల్లులో వస్త్రాల తయారీకి ఉపయోగించే కలప గుజ్జు తయారీ చేస్తారు. 2014లోనే ఈ మిల్లు మూతపడింది. దీంతో దాదాపు 750 కార్మిక కుటుంబాలు ఉపాధి కోల్పోయాయి. వీరందరికీ ఉపాధి కల్పించటంతో పాటు స్థానికంగా ఉద్యోగ కల్పనకు వీలుగా ఈ మిల్లును తిరిగి తెరిపించేందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చొరవ చూపారు. నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం.. ప్రస్తుతం 'బిల్ట్' కంపెనీ ఆస్తులు ఫిన్‌క్వెస్ట్ ఫైనాన్షియల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధీనంలో ఉన్నాయి. ఆ కంపెనీ ఎండీ హార్దిక్ పటేల్, ఐటీసీ పేపర్ బోర్డ్స్ డివిజన్ సీఈవో వాదిరాజ్ కులకర్ణితో పాటు సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రి సెక్రెటేరియట్‌లో సోమవారం సమావేశమయ్యారు. ఫ్యాక్టరీని పునరుద్ధరించాలనే ఆలోచనను వారితో పంచుకున్నారు. ప్రభుత్వం తరఫున తీసుకోవాల్సిన చర్యలు, సాధ్యాసాధ్యాలను చర్చించారు. మిల్లును తెరిపించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఫిన్‌క్వెస్ట్ బృందాన్ని కోరారు. బిల్ట్ ఆస్తులను కొనుగోలు చేసేందుకు ఐటీసీ కంపెనీ ఆసక్తి చూపుతోంది. ఫిన్ క్వెస్ట్ కంపెనీ ఐటీసీ తో చర్చల ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎం కోరారు. బిల్ట్ మిల్లును పునరుద్ధరించే ప్రక్రియలో ఐటీసీకి అన్ని విధాలా ప్రభుత్వ సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఐటీసీ చేపట్టిన ప్రాజెక్టులు, భవిష్యత్తు విస్తరణ ప్రణాళికలపైనా ఈ సమావేశంలో చర్చలు జరిగాయి. సీఎంతో పాటు మంత్రులు సీతక్క, కొండా సురేఖ, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి, కార్యదర్శి, సీఎంవో అధికారులు, ములుగు కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు. గత ప్రభుత్వం 2015, 2018లో ప్రోత్సాహకాలను పొడిగించి, మూతపడ్డ ఈ యూనిట్‌ను పునరుద్ధరించడానికి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్

మంగళవారం, 09.01. 2024
హైదరాబాద్

# కాంగ్రెస్, బీజేపీ మధ్య పోటీ బీఆర్ఎస్ పోటీలోనే ఉండదు

మొదటిపేజీ తరువాయి

స్వచ్ఛ అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తాం. 22న ప్రతీ ఇంటా రామజ్యోతులు వెలిగించాలి. హనుమాన్ సినిమా వాళ్ళు ప్రతి టికెట్ పై 5 రూపాయలు రామ మందిరానికి విరాళంగా ఇవ్వడం అభినందనీయం'అని కిషన్‌రెడ్డి అన్నారు.

**17 లోక్‌సభ స్థానాలకు ఇన్ చార్జ్ ల నియామకం**

బీజేపీ తెలంగాణలోని 17 లోక్‌సభ స్థానాలకు ఇన్ చార్జ్ లను నియమించింది. వీరిలో 8 మంది ఎమ్మెల్యేలు, ఒక ఎమ్మెల్సీకి ఇన్‌ఛార్జులుగా రాష్ట్ర అధ్యక్షుడు, కిషన్‌రెడ్డి బాధ్యతలు అప్పగించారు.

| | |
|---|---|
| ఆదిలాబాద్ | పాయల్ శంకర్ |
| పెద్దపల్లి | రామారావు పాటిల్ |
| కరీంనగర్ | సూర్యనారాయణ |
| నిజామాబాద్ | ఏలేటి మహేశ్వరరెడ్డి |
| జహీరాబాద్ | కాటిపల్లి వెంకటరమణారెడ్డి |
| మెదక్ | పాల్వాయి హరీశ్ బాబు |
| మల్కాజిగిరి | పైడి రాకేశ్ రెడ్డి |
| సికింద్రాబాద్ | కె.లక్ష్మణ్ |
| హైదరాబాద్ | రాజాసింగ్ |
| చేవెళ్ల | ఏవీఎన్ రెడ్డి |
| మహబూబ్‌నగర్ | రామచంద్రరావు |
| నాగర్‌కర్నూల్ | మాగం రంగారెడ్డి |
| నల్లగొండ | చింతల రామచంద్రారెడ్డి |
| భువనగిరి | ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ |
| వరంగల్ | మర్రి శశిధర్‌రెడ్డి |
| మహబూబాబాద్ | గరికపాటి మోహనరావు |
| ఖమ్మం | పొంగులేటి సుధాకర్ రెడ్డి |

# టీడీపీకి కేశినేని శ్వేత రాజీనామా

- పార్టీయే మమ్మల్ని కాదనుకుంది
- లోకేశ్ కు తెలివి ఉందా?
- కేశినేని శ్వేత కామెంట్స్

**విశాలభారతి,ఆంధ్రప్రదేశ్:**

తెలుగుదేశం పార్టీని వదిలి వెళ్తామని కలలో కూడా ఊహించలేదని విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్ కార్పొరేటర్ కేశినేని శ్వేత అన్నారు. కార్పొరేటర్ పదవికి శ్వేత సోమవారం రాజీనామా చేశారు. ఈ మేరకు ఆమె తన రాజీనామా లేఖను నగర మేయర్‌కు అందజేశారు. రాజీనామా ఆమోదం తర్వాత టీడీపీని వీడనున్నట్లు చెప్పారు.

అనంతరం శ్వేత మాట్లాడుతూ.. "పార్టీని వీడాల్సి వస్తుందని నేను, ఎంపీ కేశినేని నాని ఎప్పుడూ ఊహించలేదు. ఎందుకంటే.. పార్టీ, అధినేత చంద్రబాబుపై మాకున్న అభిమానం, ప్రేమ అలాంటిది. కానీ ఈరోజు పార్టీయే మమ్మల్ని కాదనుకుంటోంది. అధినేతే మమ్మల్ని వద్దనుకుంటున్నారు. ఒక సిట్టింగ్ ఎంపీ అయిన కేశినేని నానికి.. విజయవాడ ప్రాంతంలో జరిగే తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో జోక్యం చేసుకోవద్దని సమాచారం వచ్చింది. ఇంత జరిగిన తర్వాత పార్టీలో ఉండడం సరైంది కాదని మేం భావించి ఈ నిర్ణయం తీసుకున్నాం. మేం ఎవరినీ తప్పుబట్టడం లేదు. పార్టీ కోసం అధినేత చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకొని ఉంటారు" అని అన్నారు.

తెలుగుదేశం పార్టీకి త్వరలోనే రాజీనామా చేయనున్నట్లు విజయవాడ ఎంపీ కేశినేని నాని ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. "తెదేపాకు నా అవసరం లేదని అధినేత చంద్రబాబు భావించిన తరువాత కూడా నేను పార్టీలో కొనసాగడం కరెక్ట్ కాదని నా భావన. కాబట్టి త్వరలోనే దిల్లీ వెళ్లి స్పీకర్‌ను కలిసి ఎంపీ పదవికి రాజీనామా చేస్తా. దాన్ని ఆమోదించిన మరుక్షణం తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేస్తా" అని ఈ నెల 6న ఎక్స్‌లో నాని పేర్కొన్నారు.



# శేరిలింగంపల్లిలో అక్రమ నిర్మాణాల కూల్చివేత

- బల్దియా అధికారుల తీరుపై స్థానికుల విమర్శలు

**విశాల భారతి, సిటీబ్యూరో :**

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్లలో జీహెచ్ఎంసీ పర్మిషన్లు లేకుండా శంసుగూడలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను బల్దియా స్పెషల్ టాస్క్ ఫోర్స్ ఆఫీసర్లు సోమవారం కూల్చేశారు. జీహెచ్ఎంసీ ఎలాంటి అనుమతులు తీసుకోకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారైనా వాటిని కూల్చేస్తామని అధికారులు ఈ సందర్భంగా తెలిపారు. ఆదివారం అక్రమంగా నిర్మించిన ఒక్క ఇంటిని కూల్చేసిన అధికారులు తిరిగి సోమవారం రెండు ఇండ్లు మాత్రమే కూల్చేశారు.

**నామ్ కే వాస్తేగా..**

అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టిన అధికారులు నామ్ కే వాస్తేగా చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. టౌన్ ప్లానింగ్ సిబ్బంది, అధికారులు ముందుగానే అక్రమ నిర్మాణదారుల వద్ద పెద్ద ఎత్తున డబ్బులు తీసుకొని నిర్మాణాలకు సహకరించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులు కూల్చివేతలు చేపట్టాలని ఆదేశాలతో అక్రమ నిర్మాణల వద్దకు చేరుకున్న సిబ్బంది కేవలం గోడలకు రంధ్రాలు చేయడం ప్రహరీలను కూల్చేయడం మాత్రమే చేశారని స్థానికులు చెబుతున్నారు. ఎలాంటి పర్మిషన్ బిల్డింగ్ నిర్మాణం చేపడితే పూర్తిగా దాన్ని నేలమట్టం చేయాల్సింది పోయి నామ్ కే వాస్తేగా చర్యలు తీసుకోవడమేంటని మండిపడుతున్నారు. ఇంకా అక్కడ అనేక అక్రమ నిర్మాణాలు ఉన్నప్పటికీ అధికారులు కూల్చివేయడానికి కారణాలు ఏమిటని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నిరుపేద వాళ్లు చిన్న గది నిర్మించుకుంటే ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అధికారులు కూల్చి వేస్తున్నారు.. ఈ బడాబాబుల అక్రమ నిర్మాణాలు ఎందుకు కూల్చివేయకుండా తప్పించుకుంటున్నారని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కూకట్‌పల్లి సర్కిల్ ఆఫీసర్లు ఉన్నవాడికి ఒక న్యాయం పేదవారికి మరో న్యాయం వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.

# ప్రజలు భయాందోళనలో ఉన్నారు..

- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్
- ఆరు లక్షల కోట్ల అప్పులు.. ఆరు గ్యారంటీలకు నిధులెక్కడివి?
- కాళేశ్వరంపై సీబీఐ ఎంక్వైరీకి కాంగ్రెస్ కు అభ్యంతరమెందుకు?
- బీఆర్ఎస్ఎంపీలు టచ్‌లో ఉన్నారన్న బండి సంజయ్..



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

కాంగ్రెస్ పార్టీని నమ్మి ప్రజలు అధికారం ఇచ్చారని, ఆరు గ్యారెంటీలు ఏ విధంగా అమలు చేస్తారని ప్రశ్నించారు బీజేపీ ఎంపీ, జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలు భయాందోళనలో ఉన్నారని, ఆరు లక్షల కోట్ల అప్పును ఏ విధంగా తీరుస్తారు..? ఆరు గ్యారెంట్ లకు నిధులు ఎక్కడినుంచి తెస్తారు..? అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ పెద్దలు 5 అంశాలపై సమాధానం చెప్పాలన్నారు. కేసీఆర్ హయాంలో డ్రగ్స్ కేసు నిర్వీర్యం అయ్యింది.. కాంగ్రెస్ ప్రభుత్వం బయటకు తీయాలన్నారు బండి సంజయ్. గ్లోబరీనా సంస్థ వల్ల ఇంటర్ విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు.. ఆ సంస్థ మీద విచారణ చేపట్టాలని, ప్రభుత్వం టీఎస్పీఎస్సీపై విచారణ ఎందుకు చేయడం లేదు..? 317 జీవోను సవరించాలన్నారు. ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.నయీం డైరీ ఏమైంది..? నయీమ్ ఆస్తులు ఎక్కడికి పోయాయి..? నయీం కేసుపై విచారణ చేపట్టాలన్నారు. కాళేశ్వరంపై విచారణ ఎందుకు చేయడం లేదు..? కాళేశ్వరాన్ని సీబీఐ కి ఇచ్చేందుకు కాంగ్రెస్ కు అభ్యంతరాలు ఎందుకు..? జ్యుడీషియల్‌లో అనేక కేసులు విచారణ లేక పెండింగ్ లో ఉన్నాయి.. కాళేశ్వరం సీబీఐ కి ఇచ్చేందుకు ప్రభుత్వానికి భయమెందుకు..? అని ఆయన అన్నారు. కేంద్రంలో మరోసారి మోడీ అధికారంలోకి రాబోతున్నారు.. ఈటలకు నాకు ఎలాంటి విబేధాలు లేవు.. కలిసికట్టుగా ముందుకు వెళతాం. ఈటల అభిప్రాయాలు కూడా హైకమాండ్ గుర్తిస్తుంది.. బీఆర్ఎస్, కాంగ్రెస్ మునిగిపోయే నావలు.. కేటీఆర్ కు ఇంకా అహంకారం తగ్గలేదు.. కేటీఆర్ అహంకారం వల్లే బీఆర్ఎస్ ఓటమి పాలైంది.. బీఆర్ఎస్ ఒక మూర్ఖత్వపు పార్టీ.. మీది ప్రాంతీయ పార్టీనా..? జాతీయ పార్టీనా..?కేటీఆర్ చెప్పాలి.. బీఆర్ఎస్ కు ఓట్లేస్తే మూసి నదిలో వేసినట్టే.. బీఆర్ఎస్ ఎంపీలు టచ్ లో ఉన్నారు అని బండి సంజయ్ అన్నారు.

# నల్గొండ మున్సిపాలిటీ 'హస్త' గతం

- అవిశ్వాసం నెగ్గిన కాంగ్రెస్ పార్టీ
- కాంగ్రెస్ కు 41, బీఆర్ఎస్‌కు 5 మంది కౌన్సిలర్ల మద్దతు
- తటస్థంగా కౌన్సిలర్ పిల్లి రామరాజు యాదవ్
- తెరవెనుక మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యూహం
- మున్సిపల్ చైర్మన్ గా బుర్రి శ్రీనివాస్ రెడ్డి?



**నల్గొండ, విశాల భారతి:**

తెలంగాణ రాష్ట్రంలో అధికార మార్పిడి జరగడంతో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలోని పలు మున్సిపాలిటీల్లో అవిశ్వాస తీర్మానాలు ప్రవేశపెట్టగా.. సోమవారం నల్గొండలో అదే జరిగింది. నల్గొండ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అవిశ్వాస తీర్మానంతో 'హస్త' గతం చేసుకుంది. బీఆర్ఎస్‌పార్టీకి చెందిన మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డికి వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. నువ్వా నేనా అంటూ గత కొన్ని రోజుల నుంచి ఊగిసలాడుతున్న మున్సిపాలిటీ చైర్మన్ పీఠాన్ని ఎట్టకేలకు కాంగ్రెస్ దక్కించుకుంది. మున్సిపల్‌చైర్మన్ మందడి సైదిరెడ్డిపై కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు అవిశ్వాస పెట్టాలని కొద్ది రోజుల కిందట కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. సోమవారం అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టడంతో మొత్తం 48 మంది కౌన్సిలర్లు, ఇద్దరు ఎక్స్ అఫీషియో ఓట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి లతో కలిపి మొత్తం 50 మంది సభ్యులు హాజరు కావాలి. జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఆధ్వర్యంలో అవిశ్వాసంపై ఓటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి 47 మంది కౌన్సిలర్లు హాజరు కాగా, ఇద్దరు ఎక్స్ అఫీషియో సభ్యులు, ఒక కౌన్సిలర్ హాజరు కాలేదు. అవిశ్వాస తీర్మానంలో 41 మంది కాంగ్రెస్ కి, 5 బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఓటేశారు. మరొక కౌన్సిలర్ పిల్లి రామరాజు యాదవ్ తటస్థంగా ఉన్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీ అవిశ్వాస తీర్మానంలో గెలిచినట్టు ప్రకటించారు. అవిశ్వాస తీర్మాన వివరాలు రాష్ట్ర మున్సిపల్‌శాఖకు పంపించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కొత్త మున్సిపల్ చైర్మన్ ఎన్నికపై త్వరలో ప్రకటన వెలువడనుంది. మున్సిపల్ చైర్మన్ గా బుర్రి శ్రీనివాస్ రెడ్డి ఎంపిక అయ్యే అవకాశం ఉందని సమాచారం.

**పిల్లి రామరాజు తో మొదలైన అసమ్మతి..**

గత మున్సిపాలిటీ ఎన్నికల్లో అధికారంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఉండటంతో మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ కౌన్సిలర్లే ఎక్కువ మంది గెలుపొందారు. అప్పుడు బీఆర్ఎస్‌కౌన్సిలర్ గా గెలుపొందిన పిల్లి రామరాజు యాదవ్ చైర్మన్ పదవి కోసం తీవ్ర ప్రయత్నం చేశారు. అయితే చైర్మన్ పదవి సగ కాలం పూర్తయ్యాక ఇస్తానని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి రామరాజుకి సర్ది చెప్పారు. కానీ అనుకున్నది జరగలేదు. దీని అవమానంగా భావించిన పిల్లి రామరాజు తన అనంతరం జరిగిన పరిణామాల తర్వాత జరిగిన మున్సిపాలిటీ సమావేశం లో దాదాపు 18 మంది కౌన్సిలర్లతో తిరుగుబాటు చేశారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి కలుగజేసుకొని అప్పటివరకు ఆ ఘటనను సద్దుమణిగేలా చేశారు. అనంతరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ పిల్లి రామరాజు ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి పై తిరుగుబాటుతో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేశారు. ఫలితం ఎలా ఉన్నా బీఆర్ఎస్‌అభ్యర్థి భూపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రస్తుత రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతిలో ఓడిపోయారు. మున్సిపల్‌చైర్మన్ అవిశ్వాస తీర్మానంలో తెరవెనక మంత్రి కోమటిరెడ్డి ఉన్నారనేది. బీఆర్ఎస్‌నాయకుల బీ ఉన్నారు అనేది బిఆర్ఎస్ నేతల ఊహాగానం. ఏది ఏమైనా ఎన్ని రోజులు ఊగిసలాడుతున్న నల్లగొండ మున్సిపాలిటీ పీఠం హస్తగతమైంది.

**ఎన్నికల్లో మారిన రాజకీయ పరిణామాలు**

బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా.. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, రాజ్యసభ సభ్యుడు తమకు లభించిన అవకాశాన్ని వినియోగించుకుని నల్గొండ మున్సిపాలిటీలో ఎక్స్ అఫీషియో సభ్యులుగా తమ పేర్లను నమోదు చేసుకున్నారు. దీంతో మున్సిపల్ చైర్మన్ గా బీఆర్ఎస్ కౌన్సిలర్ మందడి సైదిరెడ్డి ఎన్నికయ్యారు. మూడు నెలల కింద మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్‌సహా 12 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరారు.

**15 మంది కౌన్సిలర్లకు పదవీ గండం**

మరోవైపు నల్లగొండ నుంచి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గెలుపొందడంతో మున్సిపాలిటీలో రాజకీయాలు అవిశ్వాస తీర్మానం వైపు మళ్లాయి. మున్సిపాలిటీలో కౌన్సిలర్ల చేరికలు ఎక్కువ కావడంతో కాంగ్రెస్ బలం 34కు చేరింది. వీరంతా కలిసి చైర్మన్‌పై అవిశ్వాసం ప్రకటించారు. ఎక్స్ అఫీషియో ఓటు వినియోగించకుండానే అవిశ్వాస తీర్మానం నెగ్గింది. అయితే బీఆర్ఎస్ విప్ జారీ చేసిన నేపథ్యంలో ఆ పార్టీ నుంచి గెలిచిన 15 మంది కౌన్సిలర్లకు పదవీ గండం ఏర్పడనుంది.

# లీకేజీ కుంభకోణాలపై.. సీబీఐ విచారణ జరిపించాలి

- టీఎస్పీఎస్సీని వెంటనే ప్రక్షాళన చేయాలి
- కాళేశ్వరం' కట్టిన కంపెనీలను బ్లాక్‌లిస్ట్ లో పెట్టాలి
- ధరణి పోర్టల్‌రద్దు చేసి సీఎం మాట నిలబెట్టుకోవాలి
- 17 పార్లమెంట్‌స్థానాల్లో బీఎస్పీ పోటీ చేస్తుంది..
- బీఎస్పీ స్టేట్‌చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** టీఎస్పీఎస్సీ క్వశ్చన్ పేపర్ల లీకేజీ కుంభకోణాలపై సీబీఐ విచారణ జరిపించాలని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా. ఆర్ఎస్‌ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాగర్ కర్నూల్ లో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమీక్షా సమావేశానికి హాజరైన అనంతరం మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడంలో వేల కోట్లకు టెండర్లు దక్కించుకొని, నాసిరకంగా పనులు చేసిన కన్‌స్ట్రక్షన్ కంపెనీలను బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. మిషన్ భగీరథ లో జరిగిన కుంభకోణాలపై కూడా దర్యాప్తు జరపాలని కోరారు. టీఎస్పీఎస్సీ పరీక్షా పేపర్లు లీక్ చేసిన అప్పటి చైర్మన్, మెంబర్లను కాపాడడం కోసమే గత ప్రభుత్వం సిట్ వేసిందని ఆరోపించిన ఆర్ఎస్పీ.. ఇప్పటి వరకూ సిట్ ఎవరినీ ప్రశించలేదన్నారు. టీఎస్పీఎస్సీని వెంటనే ప్రక్షాళన చేసి జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాల భర్తీ చేపట్టాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో డబ్బు, మద్యం పంపిణీ విపరీతంగా జరిగిందన్నారు. కేసీఆర్ దొర పాలన పోయి మరో దొర పాలన వచ్చిందే తప్ప, బహుజనులకు ఎలాంటి న్యాయం జరుగలేదన్నారు. ధరణి పోర్టల్ రద్దు చేస్తామన్న గత హామీని సీఎం రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని ఆర్ఎస్పీ అన్నారు. 30 వేల ఎకరాల పేదల అసైన్డ్ భూములను జబర్దస్తీ చేసి ప్రభుత్వం గుంజుకొని హైదరాబాద్ చుట్టుపక్కల రియల్ ఎస్టేట్ పేరుతో బడా కంపెనీలకు ఎకరాకు రూ.100 కోట్లకు అమ్ముకుందని ఆరోపించిన ఆయన తిరిగి ఆ భూములు పేదలకు ఇవ్వాలన్నారు. పెండింగ్ లో ఉన్న హాస్టల్ మెస్ చార్జీలు విడుదల చేయాలన్నారు. గురుకులంలో విద్యార్థిని ఆత్మహత్యపై స్పందించిన ఆర్ఎస్పీ సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో సైకాలజీ కౌన్సిలర్లను నియమించాలని ప్రభుత్వానికి సూచించారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో 17 స్థానాలకు బీఎస్పీ పోటీ చేస్తుందని, పొత్తులపై బీఎస్పీ అధినేత్రి మాయావతి నిర్ణయమే తుది నిర్ణయమని ప్రకటించారు. బీఎస్పీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి నుంచి గుణపాఠాలు నేర్చుకుంటామన్న ఆయన వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.



# నల్గొండ జిల్లాలో భారీగా గంజాయి పట్టివేత

- టమాటా ట్రేలలో 336 కేజీలు తరలిస్తున్న ముఠా
- రవాణా చేస్తున్న నలుగురు నిందితుల అరెస్ట్ రూ. 84 లక్షలు విలువ ఉంటుందని అంచనా

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** సినిమాల ప్రభావమో.. ఏమో కానీ రీల్‌స్మగ్లర్లకంటే.. రియల్ స్మగ్లర్లు పుష్పలో ఎర్రచందనం స్మగ్లింగ్‌కు తలదన్నే రీతిలో కొత్త కొత్త ఐడియాలతో గంజాయి రవాణా చేస్తున్నారు. పోలీసుల కంట పడకుండా ఈజీగా రాష్ట్రాలు దాటిస్తున్నారు. ఎవరికీ ఎలాంటి అనుమానం రాకుండా కొందరు డీసీఎం పైన .. మరికొందరు లారీ టైర్లలో గంజాయి అక్రమ రవాణా చేస్తున్నారు. డీసీఎం వ్యాన్ లో అడుగు భాగాన గంజాయి.. పైన కూరగాయలతో తరలిస్తున్నారు. కానీ పోలీసుల అంతకు మించిన చెకింగ్‌ట్విస్టులతో అడ్డంగా దొరికిపోయి జైలుకెళ్తున్నారు. ఆంధ్రా నుంచి దేశంలోని వివిధ ప్రాంతాలకు అక్రమంగా గంజాయి రవాణా సాగుతోంది. తెలంగాణ మీదుగా సాగుతున్న ఈ అక్రమ గంజాయి రవాణా పై పోలీసులు కట్టడి చేస్తున్నారు. నిరంతర నిఘాను కూడా పెంచారు. దీంతో ఆంధ్రా నుంచి గుంటూరు, నాగార్జునసాగర్ మీదుగా మహారాష్ట్రకు గంజాయిని తరలిస్తున్న అంతర్రాష్ట్ర గంజాయి ముఠాను నాగార్జున సాగర్ పోలీసులు సోమవారం పట్టుకున్నారు. నాగార్జునసాగర్ వద్ద పోలీసులు తనిఖీలు చేస్తుండగా 330 కేజీల గంజాయి దొరికింది. దీనిపై జిల్లా ఎస్పీ చందనా దీప్తి మీడియాకు వివరాలు వెల్లడించారు.

మహారాష్ట్రకు చెందిన జ్ఞానోబా అమోల్ ఘోరే లారీ డ్రైవర్ గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో నిజామాబాద్ కు చెందిన జయపాల్ తో పరిచయం ఏర్పడింది. జయపాల్ గంజాయి సరఫరా చేస్తుంటాడు. ఆంధ్రా నుంచి మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల్లోని వ్యక్తులకు గంజాయి తీసుకువెళ్లి ఇస్తే లక్ష రూపాయలు ఇస్తానని జయపాల్.. డ్రైవర్ జ్ఞానోబా అమోల్ ఘోరేకు చెప్పాడు. దీంతో మహారాష్ట్రకు చెందిన తన స్నేహితులు గణపతి బసవరాజ్ సోనాల్, సంగమేశ్వర సదా శివ జంగనే, ఖయ్యూమ్ ఇషాకే మరికొందరు ముఠాగా ఏర్పడ్డారు. ఈ ముఠా ఆంధ్రా నుంచి డీసీఎం వ్యాన్ లో కూరగాయల ట్రేల అడుగు భాగంలో గంజాయిని పెట్టి పైన కూరగాయలతో తరలిస్తున్నారు. మహారాష్ట్రకు వరంగల్ మీదుగా వెళ్తే పోలీసులకు పట్టుబడతామనే భయంతో గుంటూరు, మాచర్ల మీదుగా వెళ్తుండగా బార్డర్ చెక్ పోస్టు వద్ద నాగార్జునసాగర్ పోలీసులు తనిఖీలు చేస్తుండగా ఈ ముఠా దొరికింది. డీసీఎం వ్యాన్ లోని కూరగాయలను తనిఖీ చేయగా ప్యాక్ చేసిన గంజాయి బయటపడిందని ఎస్పీ చందనా దీప్తి చెప్పారు. నలుగురిని అరెస్టు చేసి, 336 కేజీల గంజాయి, డీసీఎం వ్యాన్, మూడు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నామని ఆమె చెప్పారు. మరో నలుగురు నిందితులు పరారీలో ఉన్నారని ఆమె తెలిపారు. అక్రమ గంజాయి,మాదక ద్రవ్యాలు సరఫరా చేస్తే ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ చందనా దీప్తి హెచ్చరించారు. డ్రగ్స్‌వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉక్కుపాదంతో అణిచివేస్తామని చెప్పారు. డ్రగ్స్‌కు అలవాటు పడి యువత భవిష్యత్ ను నాశనం చేసుకోవద్దని కోరారు. మాదక ద్రవ్యాలు, గంజాయి అక్రమ రవాణా వినియోగంపై సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని పిలుపునిచ్చారు.



హైటెక్ సిటీలోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని పరామర్శించిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి , ఖమ్మం జిల్లా కాంగ్రెస్‌పార్టీ సీనియర్‌నాయకులు. వారి ఆరోగ్య పరిస్థితిని శ్రీనివాస్‌రెడ్డి అడిగి తెలుసుకున్నారు. - విశాల భారతి, స్టేట్‌బ్యూరో

# కవితకు బీఆర్ఎస్ నేతలు ఝలక్

- నిజామాబాద్‌లో అడ్డుకున్న మాజీ ఎమ్మెల్యే
- సొంత పార్టీ నేతల నుంచే నిరసన సెగ
- స్వయంగా ఎమ్మెల్సీ కవిత వెల్లడి
- తెలంగాణ భవన్‌లో నిజామాబాద్ లోక్‌సభ సన్నాహక సమావేశం
- కేసీఆర్‌కు ఎంపీ సీటు గెలిచి గిఫ్ట్ ఇవ్వాలని నేతలకు ఆదేశం



**విశాలభారతి,హైదరాబాద్:** నిజామాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలపై ఎమ్మెల్సీ కవిత సీరియస్ అయ్యారు. సోమవారం తెలంగాణ భవన్‌లో నిజామాబాద్ లోక్ సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ మీటింగ్‌కు నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, కీలక నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. నిజామాబాద్‌లో తాను స్వయంగా కార్యకర్తలను కలిసేందుకు వస్తే బీఆర్ఎస్ నేతలే రకరకాల అడ్డంకులు సృష్టించారని మండిపడ్డారు. కార్యకర్తలను అధిష్టానాన్ని, నేతలను కలవకుండా కొందరు అడ్డుపడ్డారని సీరియస్ అయ్యారు. మాజీ ఎమ్మెల్యేలు నియోజకవర్గం కోటరీ ఏర్పాటు చేసుకున్నారని మండిపడ్డారు. వారి సొంత కార్యకర్తలకే ప్రభుత్వ పథకాలను ఇవ్వడం వల్లనే పార్టీకి అసెంబ్లీ ఎన్నికల్లో నష్టం జరిగిందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

కింది స్థాయి క్యాడర్ ఎవరైనా నేతలను కలిస్తే వారిని దూరం పెట్టారని.. దీనితో తీవ్ర వ్యతిరేకత మొదలైంది అన్నారు. తెలంగాణ ఉద్యమంలో బీఆర్ఎస్‌కు అండగా నిలబడ్డ నిజామాబాద్ జిల్లాలో మనం ఓడిపోయాం అంటే నేతలు పరిస్థితిని అర్థం చేసుకోవాలని.. జిల్లాలో పార్టీ పనితీరుపై లీడర్లు అంతా ఆత్మ పరిశీలన చేసుకోవాలని కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో నిజాబామాద్ ఎంపీ సీటును గెలిచి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు గిఫ్ట్ ఇవ్వాలని కోరారు. కాగా, కార్యకర్తలను కలవకుండా సొంత పార్టీ నేతలే స్వయంగా తనను అడ్డుకున్నారని కవిత చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయి. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూతురు, పార్టీ కీలక నాయకురాలు అయిన కవితనే అడ్డుకున్న గులాబీ లీడర్లు ఎవరని జోరుగా చర్చ నడుస్తోంది.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com




# నిధుల దుర్వినియోగం పై విచారణ చేయాలి

- ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన ఆయకట్టు రైతులు
- ఉమ్మడి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చాడ సురేష్ రెడ్డి

**శాలిగౌరారం, విశాలభారతి:** శాలిగౌరారం ప్రాజెక్టుకు 2020 21 సంవత్సరంలో కేటాయించిన 6 కోట్ల నిధుల దుర్వినియోగంపై సమగ్రమైన విచారణ జరిపించాలని తిరుమలగిరిలోని స్థానిక ఎమ్మెల్యే పందుల సామేలుకు ఆయకట్టు రైతులు, ఉమ్మడి వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చాడ సురేష్ రెడ్డి మాజీ సర్పంచ్ గోదల నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పత్రాన్ని అందజేశార . ఈ సందర్భంగా చాడ సురేష్ రెడ్డి, గోదల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ శాలిగౌరారం ప్రాజెక్టు కింద ఉన్న ఆయకట్టు రైతులకు ప్రాజెక్ట్ అభివృద్ధి చేస్తే ఎంతో మేలు జరుగుతుందనే ఉద్దేశంతో గతంలో 202021 సంవత్సరంలో శాలిగౌరారం ప్రాజెక్టు రాచకాల్వ , రామన్నపేట మండలంలోని పల్లివాడ గ్రామం నుండి శాలిగౌరారం ప్రాజెక్టు వరకు 2020 21 సంవత్సరంలో నీటి మరమ్మతులు, పాత షట్టర్లు తీసి కొత్త సెంటర్లు వేయుటకు ప్రాజెక్టు కట్టా మరమ్మతులు, పనులకు కేటాయించిన 6 కోట్ల నిధులను ఎలాంటి రిపేర్లు చేయకుండా శాలిగౌరారం ప్రాజెక్టు కట్టపైన అక్కడక్కడ మన్నుపోసి నామం మాత్రం పనులు చేశారని ఇట్టి విషయం పైన సమగ్రమైన విచారణ జరిపించి ప్రాజెక్ట్ అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయకట్టు రైతులు పడాల సైదులు, పడాల వెంకన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# అంధులను ఆదర్శంగా తీసుకోవాలి

- అంధుల అక్షర ప్రదాత లూయిస్ బ్రెయిలీ
- జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు

**సూర్యాపేట, విశాలభారతి:** లూయిస్ బ్రెయిలీ జన్మదిన దినోత్సవాన్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ నందు సోమవారం మహిళా శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముందుగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ యస్.వెంకట్రావు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను ప్రారంభించారు .జిల్లా సంక్షేమ అధికారిణి జ్యోతి పద్మ అధ్యక్షతన లూయిస్ బ్రెయిలీ జన్మదిన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ గారు పడిన ఇబ్బంది కారణం గా బ్రెయిలీ లిపిని కనిపెట్టినారని, బ్రెయిలీ లిపి ప్రాముఖ్యత ను వివరించారు. నేటి ప్రస్తుత సమాజంలో భవిష్యత్ తరాల గురించి ఆలోచిస్తూ 175 ఏళ్ళ క్రితమే అంధ సమాజం కోసం లూయిస్ బ్రెయిలీ ముందు చూపుతో అలోచించి వారి జీవితాలలో వెలుగులు నింపారని అన్నారు. బ్రెయిలీ అందుల కోసం 12 చుక్కలు తో లిపి తయారు చేశారని, మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఎన్నికల కమిషన్ ఈవీఎం మిషన్లో బ్రెయిలీలిపి కూడా పెట్టడం జరిగిందని, బ్రైన్ లాంగ్వేజ్ ద్వారా అందరికీ తెలియజేశామని కలెక్టర్ తెలిపారు. కమిటీ సభ్యులు తెలిపిన విధంగా అన్నింటిని రాష్ట్ర నీటిపారుదల, సివిల్ సప్లై శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి గారికి తెలిపి వీరి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లడం జరుగుతుందని, ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తప్పుగా అన్ని నెరవేరుస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ జ్యోతి పద్మ, ఎస్సీ అభివృద్ధి అధికారి దయానందరాణి, డి.యం.హెచ్.వో కోటచలం, వెంకట రమణ, జిల్లాలోని అంధులు మరియు అంధుల సంఘాల ప్రతినిధులు, ప్రభుత్వ అంధ దివ్యాంగ ఉద్యోగులు పాల్గొన్నారు.



# ఉర్సు ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలి

- నిరంతర విద్యుత్, త్రాగునీరు అందించాలి
- పారిశుధ్య పనులకు ప్రాధాన్యత కల్పించాలి
- జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

**సూర్యాపేట, విశాలభారతి:** జాన్ పహాడ్ ఉర్స్ నిర్వహణ నేపథ్యంలో పటిష్ఠ ఏర్పాట్లు చేపట్టాలని ను జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాలకీడు మండలం జాన్ పహాడ్ గ్రామంలో ఈ నెల తేదీ 25 నుండి 28 వరకు నుండి వరకు జరిగే జాన్ పహాడ్ ఉర్సు నిర్వహణ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదనవు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంకతో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉర్స్ కు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ఆదిశగా పటిష్ఠ ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉర్సు నిర్వహణ నేపథ్యంలో హుజూర్ నగర్ ఆర్.డి.ఓ జగదీశ్వర్ రెడ్డి ని నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని అన్నారు. దర్గా ఆవరణ మొత్తం మొరం మట్టిని చదును చేయాలని, భక్తులు పూజా కార్యక్రమంలో ఇబ్బందులు కలగకుండా బారికెట్లు ఏర్పాటు చేసి పోలీసుల నిరంతర పర్యవేక్షణ ఉంచాలని సూచించారు. ఉర్స్ నిర్వహణ సందర్భంగా ఈ జిల్లాతో పాటు ఇతర జిల్లాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్ఠ ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఉర్స్ నిర్వహణ నేపథ్యంలో ప్రజల సౌకర్యార్థం నిర్దేశించిన సమయంలో ఆర్.టి.సి బస్సులు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఎ ఎస్ పి నాగేశ్వరరావు, జెడ్.పి. సి.ఈ. ఓ సురేష్ కుమార్, డి.పి.ఓ యాదయ్య, డి.యస్.పి. నాగభూషణం, వక్ఫ్ ఇన్స్పెక్టర్ ఎస్.కె మహమూద్, సర్పంచ్ కృష్ణ, శ్రీనివాస్, జానీ తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీపీ కవితారెడ్డి రాజీనామా

**జెడ్పీ సీఈవో సురేష్ కుమార్ కు రాజీనామాను అందజేసిన ఎంపీపీ**

**కోదాడ, విశాలభారతి:** కోదాడ ఎంపీపీ చింత కవితారెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. సోమవారం తన రాజీనామా లేఖను జిల్లా సీఈవో సురేష్ కుమార్ కు అందజేశారు. ఈ నెల 17న ఆమెపై అవిశ్వాసం తీర్మానం ఉండటం వల్లనే రాజీనామా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య ఉన్న క్రమంలో అనేక అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు, షాడో ఎమ్మెల్యే వ్యవహరించినందుకు ఇసుగు చెందిన బిఆర్ఎస్ ఎంపీటీసీలు మిగతా కొంతమంది ఎంపీపీ కవిత పై అవిశ్వాస తీర్మానం పెట్టినట్లు తెలిసింది. అవిశ్వాస తీర్మానం 17 తారీకు ఉండటంతో దానికి ముందే ఎంపీపీ కవిత రాజీనామా చేయటం చర్చనీయాంశంగా మారింది. తన అవినీతి అక్రమాలు ఎక్కడ బయటపడతాయని భయపడి ముందే రాజీనామాకు సిద్ధమైనట్లు కోదాడ పట్టణంలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు చర్చించుకుంటున్నారు.




# అవినీతిపై న్యాయ విచరణ జరిపించాలి

**సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్**

**సూర్యాపేట, విశాలభారతి:** సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పేరుతో జరిగిన అవినీతిపై సిటింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలియజేశారు. ఆనంతరం మాట్లాడుతూ 2014 నుండి 2023 ఎన్నికల వరకు సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో వందల కోట్ల అభివృద్ధి పేరుతో పనులు చేశారనీ,ఈ పనులన్నీ నాణ్యత లోపించి అసంబద్ధంగా, అసంపూర్ణంగా ఉన్నాయనీ అన్నారు. వీటికి కారణం కాంట్రాక్టర్ శ్రీనివాస్ రెడ్డితో పాటు మరో కొంతమంది కాంట్రాక్టర్స్ ఇచ్చిన కమీషన్లకు ఆశపడిన అధికారులు, గతపాలకులు అని ఆరోపించారు. ఇదే విషయంపై గతంలో కూడా పార్టీ ఆధ్వర్యంలో అనేకసార్లు నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలు చేశామనీ,చివరికి గత మంత్రి జగదీశ్ రెడ్డి కి వినతిపత్రం, క్యాంపు కార్యాలయం ముట్టడి చేశామని గుర్తు చేశారు. అయినా ఎలాంటి మార్పు లేదనీ, ఒకటి లేదా రెండు మూడు సంవత్సరాల్లో పూర్తి చేయవలసిన అభివృద్ధి పనులను తొమ్మిది సంవత్సరాల వరకు కూడా పూర్తికాకుండా అలాగే ఉంచారని అన్నారు. సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ మంత్రి దామోదర్ రెడ్డి చొరవ చూపడం తో పాటు జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే సిట్టింగ్ జడ్జీ ద్వారా ఎంక్వైరీ వేయించి, అభివృద్ధిలో జరిగిన అవినీతిని వెలికి తీసి, దీనికి కారణమైన కాంట్రాక్టర్స్, అధికారులు, గత పాలకుల పైన చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల రాబోయే రోజుల్లో దీనిపైన తమ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యూ రాష్ట సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగయ్య, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా రాంజీ తదితరులు పాల్గొన్నారు.



# యువత అడుగులు ఎర్ర జెండా వైపు

**నూతనకల్, విశాలభారతి :** మండల కేంద్రంలోని కామ్రేడ్ గుణగంటి సత్యనారాయణ విజ్ఞాన కేంద్రంలో వివిద పార్టీలకు చెందిన పీల్లి లింగరాజు, జటంగి కృష్ణ జటంగి, జటంగి నాగరాజు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీలో చేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు పెద్దింటి రంగారెడ్డి,దేశోజు మధులు పాల్గొని మాట్లాడుతూ దేశంలో, రాష్టంలో నిరంతరం ప్రజల సమస్యల పైన పోరాటాలు నిర్వహిస్తూ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న పార్టీ న్యూడెమోక్రసీ పార్టీ అని అన్నారు.న్యూడెమోక్రసీ పార్టీ నిత్యం ప్రజా సమస్యలపై చేస్తున్న పోరాటానికి ఆకర్షితులై పార్టీలో చేరిన కామ్రేడ్స్ అందరికీ విప్లవ స్వాగతం తెలియచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోయింది అని అందుకే ప్రజలు ఆ ప్రభుత్వాన్ని గద్దె దింపడం జరిగిందిఅన్నారు. ప్రస్తుతం అధికారం లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటిని కూడా అమలు చేయాలి లేకపోతే సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు చేపడతామని వారు అన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ పేద ప్రజల తరపున నిరంతరం కొట్లాడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి సుంకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,చిల్పకుంట్ల గ్రామ కార్యదర్శి దగ్గుల మల్లయ్య,వార్డ్ నంబర్ బోలగాని రమేష్,బిక్కి ప్రవీణ్, పులుసు క్రాంతి కుమార్,మణికుమార్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలను వివరించాలి

**ఎన్ ఎస్ యూఐ మండల అధ్యక్షులు మహేష్**

**శాలిగౌరారం, విశాలభారతి:** మండలంలోని ఎన్ ఎస్ యుఐ కార్యవర్గ సభ్యునిగా కొప్పుల లక్ష్మణ్ ని ఎన్ఎస్ యు ఐ మండల అధ్యక్షులు లోడంగి మహేష్ సోమవారం నియమించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ఎన్ఎస్ యుఐ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై విద్యార్థులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ మండల నాయకులు బట్ట అనిల్ , మిర్యాల సాయి, నిమ్మల మధు, చిలంశెట్టి సాయి గణేష్, భూపతి శ్రీకాంత్ , కొల్లూరి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.




# ఇంటి స్థలం కోసం మెమోరండం

**భద్రాచలం, విశాలభారతి:** స్థానిక ఏఎంసీ కాలనీలో ఉన్నటువంటి డబల్ బెడ్ రూమ్ ప్రాంగణంలో ఉన్న ప్రభుత్వ భూమిని సెంటు భూమి కూడా లేని నిరుపేదలు ఎమ్మార్వో ఆర్డిఓ గార్లకు వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా నిరుపేదలు మాట్లాడుతూ గత 15 , 20 సంవత్సరాల నుండి అద్దెలకు ఉంటూ నెలకు 2000, 3000 కట్టుకుంటూ ఇప్పుడు జీవిస్తున్నాము వచ్చినటువంటి తెలంగాణ ప్రభుత్వంలో కూడా మాకు న్యాయం జరగలేద నీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం లోనైనా మాకు న్యాయం చేయాలని కోరుకుంటూ అలాగే రాష్ట్ర ప్రభుత్వాన్ని స్థానికంగా ఉన్నటువంటి ఎమ్మార్వో ఆర్డీవో ని మాకు న్యాయం చేయాలని నిరుపేద ప్రజలు అధికారులను కోరారు. ఈ కార్యక్రమానికి సంఘీభావంగ అల్లాడి పౌల్ రాజు ,ఎమ్మార్పీఎస్ నాయకులు తోకల దుర్గాప్రసాద్, అవులూరి సత్యనారాయణ, స్థానిక గ్రామస్తులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# అధ్వానంగా రామవిలస్ బజార్

- రోడ్డు విస్తరణ పనులలో జాప్యం
- నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యాహరిస్తున్న మున్సిపల్ కమిషనర్



**మరిపెడ, విశాలభారతి:** మున్సిపల్ కేంద్రంలోని రామ విలాస్ వీధి రోజు రోజుకు అధ్వానంగా మారుతుందని పాదచారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వా హయాంలో వీధి విస్తానరణ పనులు ప్రారంభించి అసంపూర్తిగా ఉండడం కాలనీ వాసులకు చాలా ఇబ్బందులకు గురువతున్నమని తెలుపుతున్నారు. మరిపెడ మున్సిపల్ కమిషనర్ కు ఎన్ని సార్లు వీన్నవించుకున్న పలితం లేదని తెలుపుతున్నారు కాలనీ వాసులు, మున్సిపల్ టౌన్లో అత్యంత రద్దీగా ఉండే కాలనీ ఇప్పుడు చాలా అధ్వానంగా తయారైందనీ మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యహరించడం సబబు కాదని అంటున్నారు కాలనీ వాసులు. ఈ కాలనీ గుండ ఇతర కాలనీలకు వెళ్లే దారి కావడం. బస్ స్టేషన్ కు అత్యంత సమీపంలో ఉండడం, ప్రభుత్వ, ప్రవైటు విద్య సంస్థల విద్యార్థులు, వృద్ధులకు రాకపోకలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ,వీది విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు. వీధి విస్తరణలో ఆటంకం కల్గిస్తున్న వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇంక సంత్సరకాలం అధికారంలో ఉంటున్న మున్సిపల్ ఛైర్పర్సన్ వార్డు సభ్యులు పనులు వేగవంతం చేయలేక పోవడం చాలా విడ్డూరంగా ఉందని ప్రజలు ఎద్దేవా చేస్తున్నారు.గత ప్రభుత్వ హయాంలో పూర్తి నిధులు మంజూరు ఆయన ఇంతవరకు విధి విస్తరణలో ఎంతుకు ఆలస్యం చేస్తున్నారో అర్థం కావడం లేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నిధులను ఉన్న ఇంక పనులలో ఎందుకు జాప్యం చేస్తున్నరో అధికారులు ప్రజలకు తెలియజేయాలని అన్నారు.



# హమాలీ కార్మికులకు నూతన ధరలు అమలు చేయాలి

**సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు**

**సూర్యాపేట, విశాలభారతి:** సూర్యాపేట పెస్టిసైడ్, పర్టిలైజర్ అండ్ సీడ్స్ షాపు హమాలీ కార్మికులకు నూతన రేట్ల ఒప్పందం అమలు చేయాలని కోరుతూ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణ పర్టిసైడ్స్, సీడ్స్ అసోసియేన్ వారికి హమాలిలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2022 జనవరి 5 నాడు రేట్ల ఒప్పందం జరిగిందని ఇప్పటికీ రెండు సంవత్సరాలు పూర్తయిందని, వెంటనే నూతన రేట్ల పెంపు పై కార్మికులతో చర్చలు జరపాలని కోరారు. పెరిగిన ధరల అనుగుణంగా కార్మికుల పరిస్థితిని అర్థం చేసుకొని హమాలీ కార్మికుల నూతన రేట్ల ఒప్పందం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు ఎరుకల వెంకన్న, మెస్త్రిలు బొల్లం అర్వపల్లి, పోతుల సత్యనారాయణ, రాము, శ్రీనివాసు, నారాయణ తదతరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేయాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు**

మోతె, విశాలభారతి : మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ సంక్షేమవసతి గృహాలుకేటాయింపు, నిర్మాణ సాధనకై త్వరలో కార్యాచరణ రూపొందిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో నిర్వహించిన సిపిఎం మోతే మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ మోతే మండలంలో 29 గ్రామపంచాయతీలు ఉన్నాయని, ఈ మండలంలో అత్యధిక మంది వ్యవసాయ కార్మికులు, దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల ప్రజలు అత్యధికంగా నివాసం ఉంటున్నారని అన్నారు. మండలంలోని అనేక గ్రామాలలో విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడం తో ఖమ్మం,కోదాడ, సూర్యాపేట, మర్రిపెడ బంగ్లా, వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లి విద్యను అభ్యసించాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. మోతే మండల కేంద్రంలో ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలైన ఎస్సీ,ఎస్టీ, బీసీ మరియు గురుకుల వంటి హాస్టల్ లను ఏర్పాటు చేసి వాటికి సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. అనేక గ్రామాల్లోకి బస్సు పోయేందుకు అవకాశం ఉన్నదని, వెంటనే ఆర్టీసీ అధికారులు రూట్లను తనిఖీ చేసి అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కాంపాటి మండల కార్యదర్శి మలుకూరి గోపాల్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు గుంట గాని ఏసు, కక్కిరేణి సత్యనారాయణ, కిన్నెర పోతయ్య, చర్లపల్లి మల్లయ్య, బూడిద లింగయ్య, సోమ గాని మల్లయ్య, గుగులోతు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# వార్డుని మరింత అభివృద్ధి చేస్తా

**మున్సిపల్ చైర్మన్**

**చిట్యాల, విశాలభారతి:** చిట్యాల మున్సిపాలిటీ పరిధి లోని 2 వ వార్డ్ జంగాల కాలనీలో జరిగిన సిసి రోడ్డు, డ్రైనేజీ పనులను మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా జంగాల, కంచరకలి కాలనీ వాసులతో మాట్లాడుతూ మౌలిక వసతులకు కృషి చేస్తానని వార్డుని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కోనేటి కృష్ణ, కాంగ్రెస్ నాయకులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# శబరిమలలో సూర్యాపేట వాసి మృతి



సూర్యాపేట, విశాలభారతి: ఆత్మకూరు ఎస్ మండలం తుమ్మల పెన్ పహాడ్ గ్రామానికి చెందిన ఉయ్యాల లింగయ్య స్వామి గుండెపోటుతో శబరిమలలో మృతి చెందారు. అయ్యప్ప స్వామి మాల ధరించి స్వామి దర్శనం కోసం శబరిమల వెళ్లారు. దర్శనం కోసం క్యూ లైన్లో ఉన్న లింగయ్య శరణుగుతి వద్ద గుండెపోటుతో ఒక్కసారిగా కూలి పోయాడని అక్కడే ఉన్న మిత్రులు స్థానికులు సిఆర్పి చేసి , దేవస్థానం సిబ్బంది సహకారంతో పట్టానం దిట్ట ఆసుపత్రికి తరలించారు. అక్కడి కి చేరే సరికి మృతి చెందారు. మృతదేహాన్ని స్వస్థలం తీసుకువచ్చేందుకు అక్కడ ఉన్న అఖిల భారత అయ్యప్ప సేవా సమితి, అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యులు, వాహనం ఏర్పాటు చేశారు. తన వెంట వున్నా మిత్రుల సహకారంతో సూర్యాపేట కు తీసుకోని వస్తున్నారు. లింగయ్య స్వామి మృతి పట్ల అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు రంగు ముత్యంరాజు సంతాపం వ్యక్తం చేశారు.

# మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం

- అక్రమ గంజాయి రవాణా చేస్తున్న అంతర్ రాష్ట్ర నిందితుల అరెస్ట్
- 168 గంజాయి ప్యాకెట్లు, డిసియం, 3 సెల్ ఫోన్స్ స్వాదీనం
- వివరాలు వెల్లడించిన యస్.పి చంధనా దీప్తి ఐపిఎస్



**నల్లగొండ, విశాలభారతి:** గంజాయి,మాదకద్రవ్యాల నిర్మూలనలో బాగంగా గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణా పై జిల్లా పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. గంజాయిని అక్రమంగా డీసీఎంలో తరలిస్తున్న వ్యక్తులను అరెస్టు చేసి గంజాయిని సీజ్ చేశారు. ఈ సందర్భంగా నల్లగొండ ఎస్పీ కార్యాలయంలో ఘటనకు సంబంధించిన వివరాలను యస్.పి చందనా దీప్తి ఐపిఎస్ వెల్లడించారు. ఈ సందర్భంగా యస్.పి మాట్లాడుతూ నిరంతర నిఘా లో బాగంగా నమ్మదగిన సమాచారం మేరకు ఆంధ్ర రాష్ట్ర నుంచి అంతర్ రాష్ట్ర ముఠా ఒక డిసియం వాహనంలో గంజాయిని తరలిస్తున్నారని సమాచారంతో తెలపగా నాగార్జున సాగర్, విజయపూరి పోలీసు స్టేషన్ యస్.ఐ సంపత్ మరియు సిబ్బందితో కలిసి ఆంధ్రా తెలంగాణా సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద తనికిలు నిర్వహిస్తుండగా తెల్లవారుజామున ఒక డిసియం నం MH 24 AU 5425 గల వాహనంలో కూరగాయలు ట్రే లతో వచ్చిన వాహనాన్ని ఆపి తనికి చేయగా అందులో ఉన్న వ్యక్తులు దిగి పారిపోతుండగా పట్టుబడి చేసి వాహనమును తనికి చేయగా అందులు బ్రౌన్ కలర్ టేపు చుట్టి ఉన్నటువంటి 168 పాకెట్లను సుమారు 336 కిలోల గంజాయిని స్వాదీనము చేసుకొని నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగ వారు చెప్పిన వివరాల ప్రకారం మహా రాష్ట్ర కి చెందిన 1) జ్ఞానోబా అమోల్ ఘూరే S/0 జ్ఞానోభా 2) గణపతి బసవరాజ్ సోనాల్, 3) సంగమేశ్వర సదా శివ జంగనే, 4) ఖయ్యూమ్ ఇషాకే లమని తెలిపి, జ్ఞానోబా అమోల్ ఘూరే డ్రైవర్ గా పని చేసే క్రమంలో నిజామాబాద్ జిల్లాకి చెందిన జయపాల్ అనే వ్యక్తి పరిచయం అయ్యాడు. జయపాల్ గంజాయి సరఫరా చేస్తుంటాడు అదే క్రమంలో జ్ఞానోబా అమోల్ ఘూరేకి విజయనగరం నుంచి గంజాయి తీసుకొని మహారాష్ట్ర కి తీసుకవెళ్ళి అక్కడ నేను చెప్పిన వ్యక్తికి సరఫరా చేస్తే ఒక లక్ష రూపాయలు ఇస్తా అనగా ఒప్పుకొని జ్ఞానోబా అమోల్ ఘూరే తో పాటు ముగ్గురు వెళ్ళి అక్కడ నుండి లోడ్ చేసుకొని వరంగల్ మీదిగా వెళ్తే పట్టుబడతామని గుంటూర్,మాచర్ల మీదిగా వస్తూ పట్టుబడ్డగా, వీరి వద్ద నుండి 168 పాకెట్స్ సుమారు 336 గంజాయిని స్వాదీనం చేసుకొని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఐదుగురిని అదుపులోకి తీసుకున్నామని ఇంకా నలుగురు పరారీలో ఉన్నారు వీరిని కూడా త్వరలో పట్టుకుంటామని, అక్రమ గంజాయి, మాదకద్రవ్యాలు సరఫరా చేస్తే ఉపేక్షించేది లేదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మాదకద్రవ్య వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉక్కుపాదంతో అణిచివేస్తామని, ఎంతటి వారినైనా ఉపేక్షించము,యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు. గంజాయి విక్రయాల గురించి గాని ,సేవించే వ్యక్తుల గురించి ,రూపంలోనైనా మాదకద్రవ్యాలను సరఫరా చేసేవారి గురించి మీకు సమాచారం తెలిస్తే, డయల్ 100 ద్వారా లేదా నేరుగా తెలియజేయవచ్చని తెలిపారు.
ఈ సమావేశంలో మిర్యాలగూడ డిఎస్పి వెంకటగిరి, సిఐలు బీసన్న రుథ్వి కుమార్, ఎస్సై సంపత్ లు పాల్గొన్నారు.



# నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పించాలి

**నిరుద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు చింత వెంకన్న**

**సూర్యాపేట, విశాలభారతి:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వం లో నిరుద్యోగులకు నామినేట్ పోస్టుల్లో అవకాశం కల్పించాలని సూర్యాపేట నియోజకవర్గం జిల్లా అధ్యక్షుడు చింత వెంకన్న ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కేంద్రంలోని సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నీళ్లు నిధులు నియామకాలు లేక అనేక వర్గాల వారు తోపాటు నిరుద్యోగులు అనేక ఇబ్బందులకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక వర్గాల వారు మార్పుకు సిద్ధపడి నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు శాయ శక్తుల కృషి చేశారని అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ గెలుపునకు నిరుద్యోగులు రాష్ట్ర వ్యాప్తంగా బస్సుయాత్ర నిర్వహించి కాంగ్రెస్ గెలుపుకు ఎంతో కృషి చేశారని ప్రభుత్వం నిరుద్యోగుల్ని గుర్తించి నామినేట్ పోస్టుల్లో అవకాశం కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహేష్, విజయ్ కుమార్, గణేష్, పరుశ రాములు, జగదీష్, ప్రమీల, స్వాతి, రుచిత, అనిత, మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు



# గుర్తూరుకు బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు

**దేవరుప్పుల, విశాలభారతి:** తొర్రూరు మండలంలోని గుర్తూరు గ్రామంలో హనుమాండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు చారిటబుల్ ట్రస్టు ద్వారా వేలాదిమంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడానికి తమ సొంత స్థలంలో 75 ఎకరాలలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మించి యువతకు అలాగే అనాధ పిల్లల కోసం ,అనాధ ఆశ్రమం ,వృద్ధుల కోసం వృద్ధాశ్రమం స్థాపించి చారిత్రాత్మకమైన మార్పుకు రంగం సిద్ధమైంది. అందులో భాగంగానే నేడు జనవరి 8న ఉదయం 11గంటలకు భూమి పూజ కార్యక్రమానికి కాంగ్రెస్ కుటుంబసభ్యులను,ముఖ్య అతిథులను, పాలకుర్తి నియోజకవర్గ ప్రజలను ఆహ్వానించారు. ఈ సందర్భంగా దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ఆద్వర్యంలో గుర్తూరుకు పార్టీ నాయకులు వెళ్లారు.



# విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలి

**చిట్యాల, విశాలభారతి:** విద్యార్థులలో సామర్థ్యాలను, నైపుణ్యాలను పెంచడానికి ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం ఎంతో ఉపకరిస్తుందని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి రామచందర్ నాయక్ తెలిపారు. చిట్యాల మండల పరిధి లోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకి, ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ లో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎఎంఓ పాల్గొని ఎఫ్ ఎల్ ఎన్ గురించి మాట్లాడుతూ విద్యార్థులలో సామర్థ్యాలను మరియు నైపుణ్యాలను పెంపొందించడం కోసం అలాగే కాంప్లెక్స్ సమావేశాల వలన అందరూ ఉపాధ్యాయులు తమ యొక్క బోధన అనుభవాలను పెంపొందించుకోవచ్చని విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడానికి ఉపకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కె. నర్సింహా, మండల నోడల్ అధికారి కె. అంజి రెడ్డి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ ఎం కె. కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు సిఆర్పీలు జయకాంత్, ప్రవల్లిక, జాన్ తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడి సమస్యలను పరిష్కరించాలి

- ఎస్మా జీవో 2ను రద్దు చేయాలి
- అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్
- జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ

**మరిపెడ, విశాలభారతి:** ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి టీచర్లు అండ్ వర్కర్ల సమస్యలను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ అంగన్వాడి వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ అన్నారు. సోమవారం ఏపీ ప్రభుత్వం అంగన్వాడీలపై ప్రయోగించిన ఎస్మా జీవో నెంబర్ 2 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మరిపెడ మండల కేంద్రంలో ఐసిడిఎస్ కార్యాలయం ముందు ప్లే కార్డుతో నిరసన తెలిపారు.
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ మాట్లాడుతూ డిసెంబర్ 12 నుండి అంగన్వాడీలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా పోరాటాలు చేస్తుండగా వారి సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం సరైంది కాదని ఆమె అన్నారు. వారి సమస్యలను ఆలోచించకుండా ఆందోళన చేస్తున్న వారిపై ఎస్మాప్రయోగించడం దుర్మార్గమైన చర్య అన్నారు. అనేక ప్రజా సంఘాల సంపూర్ణ మద్దతుతో పోరాటాన్ని అనేక నిర్బంధాలను ఎదుర్కొని సమరశీల పోరాటాన్ని నిర్వహిస్తున్న ఏపీ అంగన్వాడి ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) మరిపెడ మండల అధ్యక్షురాలు కుమ్మరి కుంట జ్యోతి, సీనియర్ జిల్లా నాయకురాలు రమాదేవి, స్వర్ణ పుష్ప, మంగమ్మ, ప్రాజెక్ట్ తదితరులు ఉన్నారు.

# నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు



**దేవరుప్పుల, విశాలభారతి:** మండలంలోని కడవెండి గ్రామ బిఆర్ఎస్ నాయకుడు దుబ్బాక రత్నాకర్ రెడ్డి తండ్రి,ఎంపిటిసి దుబ్బాక కవిత మామగారు దుబ్బాక వెంకట్ రెడ్డి మరణించగా వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆ కుటుంబాన్ని ఓదార్చి, వారికి మనోధైర్యం చెప్పిన బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రామిరెడ్డి పాల్గొన్న మాజీ ఎంపీపీ కొల్లూర సోమయ్య, రైతు కోఆర్డినేటర్ పోతిరెడ్డి లీనారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ కొత్త జలంధర్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నక్క రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికి ఉజ్వల యోజన

**జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు**



సూర్యాపేట, విశాలభారతి: జిల్లాలోని అర్హులందరికి ఉజ్వల యోజన కింద నూతన గ్యాస్ కనెక్షన్‌లు ఇవ్వనున్నామని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లో జిల్లా సివిల్ సప్లయ్ అధికారులు, గ్యాస్ ఏజెన్సిలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద కొత్త గ్యాస్ కనెక్షన్స్ కొరకు గ్యాస్ ఏజెన్సీల ద్వారా అర్హులైన వారు ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. లబ్దిదారులు ధరఖాస్తు వెంట ఆధార్ కార్డు, రేషన్‌కార్డు జతపర్చాలని తెలిపారు. జిల్లా స్థాయి ఉజ్వల కనెక్షన్ కమిటీకి చైర్మన్‌గా జిల్లా కలెక్టర్, నోడల్ అఫిసర్‌గా ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ చెందిన అంకుర్ అశోక్ సభ్యులుగా జిల్లా సివిల్ సప్లై అధికారి, హెచ్‌పిసిఎల్, బిపిసిఎల్ ప్రతినిధిలు ఉంటారని తెలిపారు. గతంలో సూర్యాపేట జిల్లాలో ఉజ్వల పథకం కింద ఉచితంగా 56,011 గ్యాస్ కనెక్షన్స్ ఇచ్చారని తెలిపారు. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం కింద దేశంలో కొత్తగా 75 లక్షల గ్యాస్ కనెక్షన్స్ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిదని, ప్రజలు త్వరగా ఉజ్వల పథకం కింద కొత్త గ్యాస్ కనెక్షన్ కొరకు త్వరగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ మోహన్ బాబు, డిటి నాగలక్ష్మి, రామ్ రెడ్డి, రాజశేఖర్, విజయ శేఖర్ ,ఆయిల్ కంపెనీలు ఐఓసీ, హెచ్ ఓ సి, బీపీసీ పాల్గొన్నారు.



# ఇంటింటికి అయోధ్య అక్షింతలు

**దేవరుప్పుల, విశాలభారతి:** మండలం సింగరాజు పల్లి గ్రామంలో అయోధ్య రాముని ఆలయం నుండి వచ్చిన అక్షింతలు సోమవారం శ్రీరామ దంపతుల చిత్రపటంతో సింగరాజు పల్లి గ్రామంలో శ్రీ రామదాసు కమిటీ జిల్లా కార్యదర్శి గందె లక్ష్మయ్య, అయ్యగారు పెండెం ప్రసాద్ ఆధ్వర్యంలో ఊరేగుతూ భజనలతో భక్తిపాటలతో పూజలతో ఇంటింటికి అక్షింతలు పంపిణీ చేశారు. అదేవిధంగా ప్రతి ఇంటికి రామ మందిర చిత్రపటం తీర్థ క్షేత్ర కరపత్రం మృగముద్రలో ఇంటికి పది గింజల అక్షంతలు పంపిణీ చేశారు. అక్షింతలు ఇంటికి వచ్చిన తర్వాత వాటిని వృద్ధి చేసుకొని దేవుని పూజా మందిరంలో పెట్టుకోవచ్చు. వృద్ధి చేసుకోవడం అంటే మన ఇంట్లో తయారు చేసుకున్న అక్షంతలకు అయోధ్య నుండి వచ్చిన వాటిని కలపడమే. వృద్ధి చేసుకున్న అక్షంతలు 22వ తేదీ జనవరి 2024 సంవత్సరం అయోధ్యలో శ్రీ బాల రాముల వారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న సమయంలో ఇంటిల్లిపాది ఇల్లు శుద్ధి చేసుకుని, స్నానాలు ముగించుకుని, వ్యక్తిగతంగా అక్షింతలు నెత్తిన ధరించడం, చిన్నపిల్లలను దీవించడం, భర్త ఆశీస్సులు దీవెనలు తీసుకోవడం, బీరువాలో పెట్టుకోవడం, చిన్నపిల్లల పుట్టినరోజు, పెళ్లి ఇతర శుభకార్యాలలో ఈ అక్షింతలతో దీవెనలు చేయవచ్చు అని అన్నారు. జనవరి 22న ప్రాణప్రతిష్ట రోజున సూర్యుడు అస్తమించిన తర్వాత కనీసం ఐదు దీపాలు వీలైతే విద్యుత్ కాంతులతో ఇంటిని మొత్తం వెలుగుతో నింపుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ కుమార్ రెడ్డి, సర్పంచ్ గోపాల్ దాస్ మల్లేష్, సీనియర్ నాయకులు కత్తుల సోమిరెడ్డి, కొండ పరశురాం రెడ్డి, గందె భవాని, జటంకి పరుశ రాములు తదితరులు పాల్గొన్నారు.




# మిర్యాలగూడలో ట్రాఫిక్ ఇక్కట్లు

**సీఐ పట్ల ఓ పండ్ల వ్యాపారి దురుసు ప్రవర్తన**

**మిర్యాలగూడ, విశాలభారతి:**
పారిశ్రామికంగా వాణిజ్య పరంగా అభివృద్ధి సాధిస్తున్న మిర్యాలగూడ పట్టణ కేంద్రంలోని సాగర్ రోడ్డులో ట్రాఫిక్ ను నియంత్రించడంలో ఓ వైపు ట్రాఫిక్ పోలీస్ వ్యవస్థ చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సెట్ బ్యాక్ లేకుండా రోడ్డుపైకి వచ్చి అక్రమ కట్టడాలు, తాత్కాలిక నిర్మాణాలు చేపట్టకుండా చర్యలు తీసుకోవాల్సిన మున్సిపల్ అధికారులు వచ్చే వేతనాలకు తోడు మామూళ్ల ను దండు కుంటూ ట్రాఫిక్ ఇక్కట్లను గాలికొదిలేయగా సామాన్య ప్రజల రాకపోకల వేళ శాపంగా మారుతోందన్న విమర్శలు వినవస్తున్నాయి.

**గణేష్ మార్కెట్ నుంచి విజేత కాలేజీ రోడ్డు వరకు ట్రాఫిక్ సమస్య**

ఉదయం పాఠశాల, కళాశాల విద్యార్థులు చదువుకునేందుకు వెళ్లే సమయంలో సాయంత్రం వేళ, వ్యాపార లావాదేవీల గణేష్ మార్కెట్ నుంచి ఆర్టీసీ బస్టాండ్, విజేత కాలేజీ రోడ్డు వరకు నిత్యం రద్దీగా ఉంటోంది. ఇదే రద్దీలో కేటీఎం, డ్యూక్, ఇతర బైక్ లను ఫాస్ట్ గా నడుపుతూ పాదాచారులను భయభ్రాంతులకు గురిచేస్తున్న పరిస్థితి నెలకొంది. తరచూ మైనర్ రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్న పరిస్థితి ఉంది. సామాన్య ప్రజలు, విద్యార్థులు క్షేమంగా రాకపోకలు సాగించేందుకు సహకరించాల్సిన బాధ్యత పౌరులందరిపై ఉంది. అయితే ఆర్టీసీ బస్టాండ్, రైతు బజారు సమీపంలో పూర్తిస్థాయిలో రోడ్డును ఆక్రమించిన ఓ పండ్ల వ్యాపారి ఓ పెద్ద బడా పండ్ల షాపును నిర్వహిస్తున్నారు. ఇక్కడే శాశ్వత అక్రమ నిర్మాణం చేపట్టిన పండ్ల దుకాణం వ్యాపారి ట్రాఫిక్ సమస్యకు కేరాఫ్ అడ్రస్ గా మారారు. ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుందని పండ్ల దుకాణాన్ని రోడ్డు నుంచి వెనక్కు జరపాలని సూచించిన ఓ పట్టణ సీఐ పట్ల ఆ పండ్ల వ్యాపారి దురుసుగా ప్రవర్తించడం చర్చ నీయాంశంగా మారింది. రోడ్డును ఆక్రమించి దుకాణం పెట్టి వ్యాపారం చేసే ఆ పండ్ల వ్యాపారి సీఐ పట్లనే అలా దురుసుగా వ్యవహరించిన అటూ పోలీసు వ్యవస్థ, ఇతర ప్రభుత్వ యంత్రాంగం సైతం స్పందించకపోవడం గమనార్హం. ఉన్నతాధికారులకు పండ్లు ఇస్తున్నామని మమ్ములను ఎవరు ఏమి చేయలేరని ప్రచారం చేసుకోవడం గమనార్హం

**మున్సిపల్ కమిషనర్ దృష్టికి చైర్మన్ దృష్టికి తీసుకెళ్లాం ట్రాఫిక్ ఎస్ఐ మోహన్, మిర్యాలగూడ**

మిర్యాలగూడ పట్టణంలోని సాగర్ ప్రధాన రహదారిలో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడే ప్రాంతాలను ఇప్పటికే గుర్తించాం. సమీపంలో నిర్మాణాలు చేపట్టి, ఆటోలు తోపుడు బండ్లపై పండ్లు పెట్టి పండ్ల వ్యాపారం నిర్వహిస్తున్న వారికి రోడ్డు పైకి రా వద్దని ఇప్పటికే సూచించాం. ట్రాఫిక్ సమస్యల పరిష్కారంలో సహకరించేల మున్సిపల్ చైర్మన్ తిరు నగర్ భార్గవ్, కమిషనర్ దృష్టికి తీసుకుని వెళ్లాం.



# వైభవంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్ట

**గరిడేపల్లి, విశాలభారతి:** మండల పరిధిలో ఉన్న పరెడ్డిగూడెం గ్రామంలో అంగరంగ వైభవంగా భక్తుల పాలిట కల్పవల్లివై దర్శనమిచ్చిన శ్రీ వీర గంగాదేవి అమ్మవారి ఆశీస్సులతో నూతనంగా కొలువైన గణపతి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి నాగేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట వేద బ్రాహ్మణులచే అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. భక్తుల పాలిట కల్పవల్లివై కోరిన కోర్కెలు తీరుస్తున్న నాగేశ్వరి అమ్మవారి విగ్రహం ప్రతిష్ట పరెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ వీరం రెడ్డి లక్ష్మి శంబిరెడ్డి గారి సొంత ఖర్చులతో నిర్మించడం జరిగింది మూడు రోజులపాటు సాగిన ఈ కార్యక్రమంలో సమీప గ్రామాల ప్రజలందరూ ఉత్సవంగా పాల్గొని డోలు వాయిద్యాలతో గొల్ల కురుమల నృత్యాలతో విగ్రహాలు ఊరేగింపు చేసి హోమగుండ కార్యక్రమాలతో విగ్రహ ప్రతిష్ట చేశారు అక్కడికి విచ్చేసిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించి భక్తులందరికీ నాగేశ్వరి అమ్మవారు కోరిన కోర్కెలు తీర్చాలని వారికి తీర్థప్రసాదాలు స్వీకరించాలని అమ్మవారిని గ్రామ పురోహితులు కొంపెల్లి కృష్ణ శాస్త్రి ఆధ్వర్యంలో లింగాల గ్రామ వాసులు ఇరువంటి వెంకట రమణ శాస్త్రి గార్ల బృందం చే ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేసి విగ్రహ ప్రతిష్ట చేశారు.
ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వీరం రెడ్డి లక్ష్మి, శంబిరెడ్డి రామకృష్ణారెడ్డి, అంజిరెడ్డి బోగాల నిరంజన్ రెడ్డి, శ్రావణి రెడ్డి , అన్నం వెంకట్ రెడ్డి , జ్యోతి గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సమస్యలపై పోరాటమే ఐద్వా లక్ష్యం

**చిట్యాల, విశాలభారతి:** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం( ఐద్వా) ఒకరోజు సభ్యత్వం సోమవారం నాడు చిట్యాల పట్టణంలో ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ ప్రారంభించారు. చిట్యాల పట్టణంలోని పదో వార్డులో మహిళా సంఘం సభ్యత్వ క్యాంపెయిన్ నిర్వహించిన ఆమె మాట్లాడుతూ మహిళల సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తున్న అతిపెద్ద మహిళా సంఘం (ఐద్వా)అని అన్నారు. మహిళల హక్కుల కోసం నిరంతరం పోరాడే ఈ సంఘంలో సభ్యులుగా మహిళలు అధిక సంఖ్యలో చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం మండల నాయకురాలు పాల కావేరి, ప్రియాంక, పద్మ , ఇందిరా, సులోచన, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి లక్ష్యంగా పరిపాలన

**అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి**



**పటాన్ చెరు(అమీన్ పూర్)విశాలభారతి:** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతి కాలనీ అభివృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తూ, నిధులు కేటాయిస్తున్నామని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. మున్సిపల్ పరిధిలోని ఐదో వార్డు ఆర్టీసీ కాలనీలో 70 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్లు, 40 లక్షల రూపాయలతో నిర్మించనున్న యూజీడి నిర్మాణ పనులకు స్థానిక కౌన్సిలర్ మహదేవరెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్మన్ పాండురంగా రెడ్డి మాట్లాడుతూ..నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, కోఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, వి ఫర్ యు ప్రెసిడెంట్ వినోద్ కుమార్, కార్యకర్తలు, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.



# జాతీయ రహదారి విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్ చెరు,విశాలభారతి:** 1200 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో మదీనాగూడ నుంచి లింగంపల్లి పటాన్ చెరు మీదుగా సంగారెడ్డి వరకు త్వరలో చేపట్టనున్న జాతీయ రహదారి విస్తరణ పనుల సందర్భంగా పటాన్ చెరు డివిజన్, ముత్తంగి గ్రామాలలో చేపట్టనున్న విస్తరణ పనులపై సంభందిత అధికారులతో కలిసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పరిశీలించారు. ప్రధానంగా పటాన్ చెరు పట్టణంలో రహదారి విస్తరణ మూలంగా ఎంత వరకు విస్తరణ జరుగుతోందో అడిగి తెలుసుకున్నారు. ముత్తంగి గ్రామ పరిధిలో తప్పని సరిగా యూటర్న్ ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజాప్రతినిధులు కోరారు. రహదారి విస్తరణ పూర్తయితే ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం అందుబాటులోకి రావడంతో పాటు ట్రాఫిక్ సమస్య తీరుతుందని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల సంస్థ ఈఈ ధర్మా రెడ్డి, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, ముత్తంగి గ్రామ సర్పంచ్ ఉపేందర్, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# 'శరవేగంగా అభివృద్ధి పనులు'

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి 18వ వార్డులో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయని పీసీసీ సభ్యుడు, కౌన్సిలర్ కాకుమాను సునీల్ అన్నారు. సోమవారం కమ్మగూడ మధురానగర్ కాలనీలో రూ.7లక్షలతో చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను సునీల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి సహకారంతో తమ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నూతన కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తున్నామన్నారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీరు, సీసీ రోడ్లు ప్రాధాన్య క్రమంలో వేయిస్తున్నట్లు తెలిపారు. నాలుగన్నరేళ్లలో వార్డులోని అన్ని కాలనీలకు నిధులు కేటాయించి, పనులు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, గోపాల్‌రావు, మల్లేశ్, శ్రీను, భద్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.



# జోనల్ కమిషనర్ కు శుభాకాంక్షలు

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** కూకట్పల్లి జోన్ నూతన జోనల్ కమీషనర్ గా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన అభిలాష అభినవ్ ను హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని నెలకొన్న సమస్యలు పరిష్కరించి,చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై ఆమెతో చర్చించారు.సానుకూలంగా స్పందించిన జనరల్ కమిషనర్ వాటిపై దృష్టి సారించి తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారన్నారు.

# ఉచిత వైద్య సేవలు అభినందనీయం

**-వి.జగదీశ్వర్ గౌడ్**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని ప్రజలు, కార్మికులు,ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో ఉపయోగకరమని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. సోమవారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ నగర్ కమ్యూనిటీ హాల్ లో ఎస్.బి.ఆర్ యూత్ ఇండియన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.అనంతరం వివిధ రకాల వ్యాధులకు సంబంధించి పరీక్షలు చేసి,మందులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైద్య శిబిరాల్లో ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల సకాలంలో వ్యాధి నిర్ధారణ జరుగుతుందన్నారు. తద్వారా సకాలంలో చికిత్స పొందవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మహిపల్ యాదవ్,మనెపల్లి సాంబశివరావు,కావూరి ప్రసాద్,వెంకటేష్,ఎస్.బి.ఆర్ యూత్ ఇండియన్ ఆర్గనైజేషన్ చైర్మన్ మహమ్మద్ బషీర్ ఉద్దీన్,నాయకులు మహమ్మద్ గౌసుద్దీన్,మహమ్మద్ రషీద్, మహమ్మద్ ఫాయిముద్దీన్, బాబా,మహమ్మద్ అజార్, సయ్యద్ అల్లాహుద్దీన్, మొహమ్మద్ ఫిరోజ్,సయ్యద్ నవాజ్,మొహమ్మద్ రహీం, మొహమ్మద్ ఫాయజ్,షేక్ చందపాషా,నరేందర్,మహేష్,సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు..






# కళాశాల సమస్యల పరిష్కారంకు కృషి చేస్తా

**ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**షాద్ నగర్,విశాలభారతి:** కళాశాల సమస్యల పరిష్కారంకు కృషి చేస్తానని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం షాద్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఎమ్మెల్యే సందర్శించారు. కళాశాల ప్రాంగణమంతా కలియ తిరిగారు.నూతన కళాశాల భవనంలోకి మారిన తరువాత కళాశాలలో నెలకొన్న ఇబ్బందులను గురుంచి కళాశాల అధ్యాపక బృందంను అడిగి తెలుసుకున్నారు.కళాశాలకు కావాల్సిన కనీస మౌలిక వసతులు, ఇంకా అనేక సమస్యలను తీర్చేందుకు తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే శంకర్ అన్నారు.ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం కళాశాల ఆవరణలో మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకన్న,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాశీనాథ్ రెడ్డి,చెంది తిరుపతి రెడ్డి,కౌన్సిలర్ శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ప్రతి డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తా

**కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు ముందుంటానని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ అన్నారు.నియోజకవర్గం పరిధిలోని మాదాపూర్ డివిజన్ అయ్యప్ప సొసైటీ కాలనీలో అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సోమవారం పర్యటించి డ్రైనేజ సమస్యను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన దృష్టికి పలు సమస్యలను కాలనీవాసులు తీసుకొచ్చారు. వెంటనే అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,నాయకులు గోపాల్ నాయక్,క్రిష్,వెంకటేష్,ప్రసాద్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.



# మౌలిక వసతులకల్పనే ధ్యేయంగా పనిచేస్తా

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత లిస్టు వాటి కల్పన ధ్యేయంగా పనిచేస్తున్నమని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. నూతనంగా చేపడుతున్న డ్రైనేజీ పైప్ లైన్ పనులను సోమవారం స్థానిక నాయకులు అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ మేరకు కార్పొరేటర్ శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపినగర్, నెహ్రు నగర్ లలో పాదయాత్ర నిర్వహించి, ప్రజలతో మాట్లాడి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ..గోపినగర్, నెహ్రు నగర్ లలో మరిన్ని అభివృద్ధి పనులను చేపడుతామని,

డ్రైనేజీ పైప్ లైన్ వేయడంతో ఎన్నో ఏళ్లుగా ఉన్న డ్రైనేజీ సమస్య తీరనుందని తెలిపారు.అలాగే డ్రైనేజీ పైప్లైన్ వేసిన వెంటనే దానిపై రోడ్డు నిర్మాణం చేపట్టాలని స్థానిక ప్రజలు కోరినట్లుగా పడిపోయిన పాత ఇనుప స్తంభాల స్థానంలో కొత్త సిమెంటు స్తంభాలు ఏర్పాటు చేయవలసిందిగా సంబంధిత అధికారులను కార్పొరేటర్ ఆదేశించారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్,మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మా,వార్డ్ మెంబర్ పర్వీన్ బేగం,గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, పద్మ రావు,రవీందర్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, మహేందర్ సింగ్, దస్తగిర్, సుభాష్ రాథోడ్,ఫక్రుద్దీన్,లడ్డు, తుకారాం,నవీన్, రజాక్, రియాజ్,ఖాజా,ఎజాస్,రవి, ఉమా,దివ్య,నిరూప, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి కి శుభాకాంక్షలు



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** ప్రజా ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్. ఈ మేరకు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు మేలు జరిగేలా ఇళ్ల స్థలాల పట్టాలు,ప్రభుత్వ భూముల పర్యవేక్షణ తదితర అంశాలు సీఎం దృష్టికి తీసుకెళ్లారు.ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన సీఎం నిత్యం ప్రజలతోనే ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధతో ముందుకు సాగాలని వి.జగదీశ్వర్ గౌడ్ కి సూచించారన్నారు.



# ఆపదలో ఆర్థికంగా ఆదుకున్న స్నేహం

**గాయపడిన మిత్రునికి స్నేహితుల ఆర్థికసాయం**

**షాద్ నగర్ ,విశాలభారతి:** ప్రమాదవశాత్తు గాయపడిన తోటి స్నేహితున్ని ఆదుకునేందుకు ఆ స్నేహితుల చేతులు ఒక్కటయ్యాయి. తలా ఇంత వేసి ఆపదలో వున్న తమ స్నేహితునికి చేతనైన సాయం అందించి స్నేహమేరా జీవితం, స్నేహమేరా శాశ్వతం అని నిరూపించారు. షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం నిర్దవెళ్లి గ్రామానికి చెందిన సిల్వేరు శేఖర్ వ్యవసాయ బావి దగ్గర పశువుల మేతను చాప్ కట్టర్లో వేస్తుండగా ప్రమాదవశత్తు మిషన్ లో పడి చేయి తొలగించారు.ఈవిషయం తెలుసుకున్న తోటి మిత్రులు ప్రమాదంలో గాయపడిన శేఖర్ కు 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు.కష్టాల్లో ఉన్న తోటి మిత్రుని ఆదుకొని తమ ఔదార్యాన్ని చాటుకున్నారు.కార్యక్రమంలో స్నేహితులు మురళీమోహన్,నవీన్ రెడ్డి,శీను, అక్బర్,నరసింహ,షకీల్ పటేల్, మిత్రులు పాల్గొన్నారు.



# మాతృశ్రీ నగర్ లో సంక్రాంతి సంబరాలు

**హాజరైన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాతృ శ్రీ నగర్ కాలనీ లో మాతృ శ్రీ నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన సంక్రాంతి సంబరాల ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ హాజరై పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ మాతృ శ్రీ నగర్ కాలనీ వాసులకు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.గ్రామీణ ప్రాంతాలలో జరిగే సంక్రాంతి పర్వదిన వేడుకలు గ్రామీణ ప్రాంతాలను తలపించేలా మాతృశ్రీ నగర్ రెసిడెంట్స్ అసోషియేషన్ వారు సంక్రాంతి సంబరాలను నిర్వహించుకోవడం చాలా సంతోషకరమని,వెల్ఫేర్ అసోసియేషన్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా గ్రామీణ వాతావరణం తలపించేలా ఏర్పాట్లు అంగరంగ వైభవంగా ఉన్నాయని,మన పిల్లలకు సంస్కృతి, సంప్రదాయాలను తెలిపేలా కాలనీలో సంబరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.రంగవల్లులు,గొబ్బెమ్మలు, గంగిరెద్దుల ఆటలు,కోడి పందాలు,బొమ్మల కొలువులు, పాడి పంటలు,పిండి వంటలు తదితర అంశాలపై సాంస్కృతిక ప్రదర్శనలు,భోగి మంటలు నిర్వహించారు.మన సాంస్కృతిక, సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం నేటి పౌరులపై ఎంతైనా ఉందని తెలియచేసారు.అలాగే సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీలలో గెలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కావూరి అనిల్, నాగరాజు,వాసు, విజయ్,కిరణ్,కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
మంగళవారం, 09.01. 2024
హైదరాబాద్


# పర్వతాపూర్ లో డబల్ ఇండ్ల లొల్లి





# అటు పాత పట్టా దారులు.. ఇటు కోత్త పట్టా దారులు

- న్యాయం ఎవరికి జరిగేను
- తప్పిదం ఎవ్వరిది?
- పాలకులదా?...అధికారులదా?
- తమకు న్యాయం చెయాలంటు రిలే నిరాహార దీక్ష చేస్తున్న కోత్త పట్టా దారులు..

**మేడిపల్లి,విశాలభారతి:** పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పర్వతాపూర్ డబుల్ ఇండ్ల లోల్లి ఇప్పటికి కోలిక్కి రాలేదు...మాదంటె మాదే అంటూ ఇరువర్గాల వారు కాలుదువ్వుతునె ఉన్నారు.. గతంలో ఇక్కడ కోందరికి ప్రభుత్వం 60 గజాలుగా పట్టాలు ఇచ్చింది, అందులో ఇక్కడ డబుల్ బెడ్ రూములు నిర్మించి మీకే ఇస్తామని చెప్పడంతో ఒప్పుకున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం డిప్ పద్దతి ద్వారా అర్హులను నిర్ణయించి కోందరికి పట్టాలు ఇచ్చారు. కాని గతం లో నిర్మాణం కోసం తమ పట్టాలు ఇచ్చిన వారికి అందులో కోందరికె బెడ్ రూములు వచ్చాయని. దింతో బాదితులు తమకు కాకుండా వేరే వాల్లాకు ఎలా ఇస్తారంటూ అక్కడ నిర్మించి ఉన్న డబుల్ ఇండ్లను స్వాదీనం చేసుకుని నివసిస్తున్నారు. ఐతే కోత్తగా పట్టాలు వచ్చిన వాళ్ళు తమకు డబుల్ ఇండ్లు వచ్చాయని అక్కడకు వెళ్ళి చూస్తె వారికి అలార్ఠ్ చేసిన ఇండ్లలో వేరెవాళ్ళు ఉండటంతో వారిరువురి మద్యా కోన్ని రోజులుగా వాదోపవాదాలు జరుగుతున్నాయి. ఎన్నికలు రావడం, కోత్త ప్రభుత్వం రావడంతో కోత్త పట్టా దారులు తామె నిజమైన అర్హులమని, తమకు న్యాయం చెయాలని, తమకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు తమకు స్వాదీనం చెయాలని సోమవారం మేడిపల్లి తహసీల్దర్ ఆఫీసు ముందదు రిలె నిరహారదీక్షకు పూనుకున్నారు. బాదితులు మాట్లాడుతు తమకు ఎవిదమైన ఇండ్లు లేవని ,కిరాయిలు కట్టుకోలేక పోతున్నామని అధికారులు ,నాయకులు తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

**హసీన మేడిపల్లి తహసీల్దర్:** పట్టాదారులు నిరహారదీక్ష చేస్తున్నారని, ఈ సమస్య గురించి ఇప్పటికే పై అదికారులకు తెలియజెసానని, ఇంతలో ఎన్నికల కోడ్,రావడం తరువాత ప్రజాపాలన కార్యక్రమాల వల్ల బిజిగా ఉన్నామని ఇప్పుడు మరల సమస్యను పై అదికారుల దృష్టికి తీసుకు వెలతానని వారి ఆధేశాలమేరకు ఎ నిర్ణయం తీసుకుంటె అది అమలు చెస్తామని మేడిపల్లి తహసీల్దార్ హసీన అన్నారు.



## గ్రామాల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలి

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**కొందుర్గు,విశాలభారతి:** గ్రామ పంచాయితీ పాలక మండలి ప్రజలు రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా సమిష్టిగా కలిసి కట్టుగా పని చేయాలని స్థానిక ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ అన్నారు.కొందుర్గు మండల పరిధిలోని లాలాపేట గ్రామపంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించడానికి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇంత వరకు స్వంత గ్రామపంచాయతీ లేకపోవడం ప్రస్తుతం గ్రామ పంచాయతీ నిధులతో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించడం ఎంతో సంతోషం సంతోషకరంగా అన్నారు.ముఖ్యంగా గ్రామాల అభివృద్ధి స్థానిక సర్పంచులు పాలకవర్గం వార్డు సభ్యుల యొక్క సమిష్టి కృషి ద్వారా గ్రామాలు ఎంతగానో అభివృద్ధి సంక్షేమం వైపు దూసుకుపోతుందని రాజకీయాలకు అతీతంగా గ్రామంలో పూర్తిగా అభివృద్ధికి కోరుకోవాలని ప్రతి ఒక్కరిని విజ్ఞప్తి చేశారు

అనంతరం స్థానికంగా ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులను పలకరించి పాఠశాల పరిస్థితులు అడిగి తెలుసుకుని శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాన్ని పరిశీలించి నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. విద్యార్థులకు నాణ్యమైన మెరుగైన విద్యను అందిచడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక సర్పంచ్ కి పలు సూచనలు చేశారు. విద్యాభివృద్ధికి అదేవిధంగా గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ నిరంతరంగా కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాంరెడ్డి,ఉప సర్పంచ్ కృష్ణయ్య, వార్డు సభ్యులు,మండల అధ్యక్షులు క్రిష్ణారెడ్డి,కాంగ్రెస్ నాయకులు కావలి యాదయ్య, బోరిగ నరేందర్,జితేందర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి,మల్లేష్ గౌడ్, మధుసుధన్ రెడ్డి,మండల నాయకులు,కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## సంక్రాంతి ముగ్గుల పోటీలు

**హైదరాబాద్,విశాలభారతి :** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని తార్నాక లోని నాగార్జున నగర్ కమిటీ హాల్ లో ముగ్గుల పోటీలు జరిగాయి. డిసిబి బ్యాంకు నాచారం బ్రాంచ్, రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ సంయుక్త సహకారంతో నాగార్జున నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ముగ్గుల పోటీలు ఘనంగా జరిగాయి.. ముగ్గుల పోటీకి మహిళల నుండి విశేషణ స్పందన వచ్చింది. ముచ్చట గొల్పిన ముగ్గులతో మహిళలు పోటీ పడ్డారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన మహిళలకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగార్జున నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తిరుపతిరావు, ఈసీ మెంబర్ సంధ్యారాణి, రాయల్ సొసైటీ లక్ష్మి పిచాపాటి, డిసిపి బ్యాంక్ నాచారం బ్రాంచ్ విజయ సారథి తోపాటు బ్యాంకు టీం పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన సునీల్ కుమార్



**బాల్కొండ, విశాల భారతి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని పలు సమస్యలను, కావాల్సిన పనులను ఆయన ముఖ్యమంత్రికి వివరించారు. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని సీఎంను కోరారు.

## గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి



**ఆర్మూర్, విశాల భారతి:** ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ బోధిస్తున్న ఉపాధ్యాయుడు గుండె పోటుతో మరణించారని స్థానికులు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ప్రవీణ్ కుమార్ ఆలూరు జిల్లా పరిషత్ పాఠశాలలో 6సంవత్సరాలుగా ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. ప్రవీణ్ కుమార్ మృతితో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు ద్రిగ్బాందికి గురయ్యారు.



## మేడిపల్లి ఆర్ఐ టీమ్ ఆధ్వర్యంలో మారథాన్

**ఘట్కేసర్,విశాలభారతి:** మేడిపల్లి అర్ఐ టీమ్ కోచ్ ప్రభాకర్ అధ్వర్యంలో మొట్టమొదటి సారిగా ఫుల్ మారథాన్ 42.195 కిమి నిర్వహించారు.ఆదివారం ఘట్కేసర్ సర్వీస్ రోడ్డు నుండి హయత్ నగర్ వరకు ఈ మారథాన్ నిర్వహించారు. ఈ మారథాన్ ను ఘట్కేసర్ డిఐ వెంకటేశ్వర్లు ఉదయం ప్రారంభించారు.సుమారు 35 మంది సభ్యులు ఈ మారథాన్ లో పాల్గొన్నారు.ఇందులో రవీందర్ నాయక్ 3 గంటల 50 నిమిషాల్లో పూర్తి చేసి మొదటి స్థానం,మల్లేష్ 4 గంటల 05 నిమిషాల్లో పూర్తిచేసి రెండవ స్థానం, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఇంటలిజెన్స్ విభాగం లో పనిచేస్తున్న దుబ్బ కిషన్ 4గం,22 నిమిషాల లో పూర్తి చేసి మూడవ స్థానం దక్కించుకోగా. మిగిలిన సభ్యులు కూడా తమ ఫుల్ మారథాన్ ను పూర్తి చేశారు.ఫుల్ మారథాన్ పూర్తి చేసిన పరుగుపందెంలో రాచకొండ సిపి కార్యాలయంలో పనిచేస్తున్న మరో ఇన్స్పెక్టర్ మగ్బుల్ జాని కూడా ఉన్నారు. మొదటి, రెండవ, మూడవ స్థానంలో వచ్చినటువంటి సభ్యులకు ఘట్కేసర్ ఎస్సై రాములు నాయక్ యొక్క ఆధ్వర్యంలో బహుమతులు ఫీల్డ్,సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. మారథాన్ లో పాల్గొన్న సభ్యులందరికీ సర్టిఫికెట్స్ అందించారు. మొదటిసారిగా నిర్వహించిన ఈ ఫుల్ మారథాన్ ప్రతి సంవత్సరం యధావిధిగా కొనసాగిస్తామని నిర్వాహకుడు ప్రభాకర్ తెలిపారు.



## అయోధ్య రామ మందిరం అక్షింతలు పంపిణీ

**కల్వకుర్తి, విశాల భారతి:** అయోధ్య నుండి వచ్చిన శ్రీరాముని అక్షింతలను సోమవారం కల్వకుర్తి పట్టణంలో భక్తిశ్రద్ధలతో రెడ్డి వాడలో వీధివీధి తిరుగుతూ భజనలు చేస్తూ మహిళలు పంపిణీ చేశారు. అంతకుముందు శ్రీరాముని అక్షింతల కల్వకుర్తి పట్టణ మహిళలు మంగళహారతితో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శ్వేత రెడ్డి, కల్వ లక్ష్మి, భారతి, సుకన్య, విజయ, సరిత, శ్యామల, భారతి, తేజ, శకుంతల, లలిత, భవని, రజిత, మాధవి, పద్మ తదితరులు పాల్గొన్నారు.v



## భీమ్‌గల్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నిక సోమవారం జరిగింది. గతంలో ఉన్న కార్యవర్గ గడువు ముగియడంతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతనంగా భీమ్‌గల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా రావుట్ల సతీష్ (మన తెలంగాణ), డీఎస్ రవి ఉప అధ్యక్షుడుగా (ప్రైమ్9), సుధాకర్ కార్యదర్శిగా(వార్త), మంద గోవర్ధన్ క్యాషియర్ గా(విశాలభారతి), ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్యామ్, రాజ్ కుమార్, భాగేష్, శ్రీనివాస్, జితేందర్, ప్రమోద్, బ్రహ్మ, పృధ్విరాజ్, లింబాద్రి, చంద్రం, బాపురావ్, పాల్గొన్నారు.

## వికలాంగుడికి సైకిల్ అందజేసిన అర్ అర్ ఫౌండేషన్ సభ్యులు



**ఆర్మూర్, విశాల భారతి:** నందిపేట్ మండలం కంఠం గ్రామానికి చెందిన జంగాం సిద్దయ్య ఇటీవల ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి గ్రామ పర్యటన లో సైకిల్ ఇవ్వాలని కోరగా వెంటనే ఫౌండేషన్ సభ్యులకు ఆదేశాలు జారీ చేయడం తో సోమవారం సైకిల్ అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ విద్య, వైద్యం కోసం ఫౌండేషన్ పార్టీలకు అతీతంగా సేవ కార్యక్రమాలు ఉంటాయని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో చిన్న, భుమేష్, సంతోష్ రెడ్డి, సాయి, రవి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేకు సన్మానం

**కల్వకుర్తి, విశాల భారతి:** కల్వకుర్తి గాంధీనగర్ 14వ వార్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. సోమవారం కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా మన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు సోషల్ ఆక్టివ్ పర్సన్ సయ్యద్ ఎజాస్ అలీ, రిపోర్టర్ మోయిన్ ఖాన్, శ్రీను, ఖాదర్, శివకుమార్, ఫెరోజ్, రవి, ఉస్మాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పోచమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట

### పాల్గొన్న డీసీసీ ఉపాధ్యక్షులు సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి

**కల్వకుర్తి, విశాల భారతి:** మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామంలో సోమవారం పోచమ్మ దేవత విగ్రహ పునప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం వేద మంత్రోచ్చరణల మధ్య మారుమ్రోగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐకృత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగర్ కర్నూల్ డిసిసి ఉపాధ్యక్షులు సుంకి రెడ్డి వరప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. దేవాలయానికి ఐకృత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి సహకారంతో ఇచ్చిన మాట ప్రకారం రూ.1,40,000 లతో దేవాలయంలో గ్రానైట్ నిర్మాణం పూర్తి చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఫౌండేషన్ ఎక్సుక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డిని సన్మానించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లెళ్ళ సర్పంచ్ ఎముక జంగయ్య, యంగంపల్లీ సర్పంచ్ శ్వేత యాదగిరి, ఎంపీటీసీ శోభా శేఖర్ రెడ్డి, అనిల్ గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## అయోధ్య రామయ్య అక్షింతలకు ప్రత్యేక పూజలు

**షాబాద్, విశాల భారతి:** అయోధ్య శ్రీరామ మందిరం ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ఇంటింటికీ అక్షింతల పంపణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పూజరి శ్రీను పంతులు పేర్కొన్నారు. సోమవారం షాబాద్ మండల కేంద్రంలోని సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీరాముని అక్షింతలకు ప్రత్యేక పూజల నిర్వహించారు. శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్రం అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను గ్రామాల్లో వితరణ కార్యక్రమం చేపట్టారు. శ్రీ రామ నామ సంకీర్తనలు చేస్తూ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయోధ్యలో ఆలయ నిర్మాణం హిందువుల ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. ఆ అక్షింతలను భక్తులకు పంపిణీ చేయనున్నట్లు బాధ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రవిందర్ రాజేందర్ గౌడ్, వెంకట్ యాదవ్, రాము, కిరణ్. శ్రీను, రాహుల్ గుప్తా, వెంకటయ్య మల్లేష్, సత్యం, లాంచందర్, తదితరులున్నారు.



## సేవ స్ఫూర్తి ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అమోఘం

**సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్**

**షాబాద్, విశాల భారతి:** రైతులకు సేవ స్ఫూర్తి ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అమోఘమని సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్ పేర్కొన్నారు. సోమవారం షాబాద్ మండల కేంద్రంలోని ముదిరాజ్ భవన్లో సుగుణమాల రైతు ఉత్పత్తిదారుల కంపెనీ వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు విజయ్ భాస్కర్రెడ్డి రైతులకు సేవ చేయాలనే ఉద్దేశంతో 2000లో ఫౌండేషన్ ఏర్పాటు చేశారు. రంగారెడ్డి జిల్లా మార్గుల మండలం ఆసిరెడ్డి పల్లి, అన్నెబోయినపల్లి గ్రామాలల్లో మొదట సేవలు అందిచామన్నారు. షాబాద్ మండలంలోని ముద్దెంగూడ, తిర్మలాపూర్, ఎర్రోనిగూడు, బొబ్బిలిగాను, గోల్లూరుగూడ గ్రామాలల్లో రైతులకు సేవలు అందిస్తున్నామన్నారు. భూషి విజ్ఞాన కేంద్రం వానిచే కేరగాయల సాగు పశుపోషణపై రైతులకు భారతీయ పరిశోధన స్థానం వారిచే అధిక దిగుబడులు, అధిక పోషక విలువలు గల వరి రకాలపై సాగు విధానాలపై అవగాహన కార్యక్రమాలు చేశామన్నారు. రైతులు పండించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే లబిత అధిక ధర ఉంటే పంటలు పండిచకపోవడం కూలీల కొరత, అధిక పెట్టుబడులు, మోతాదుకు మించి ఎరువులు వాడకపోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు లింగం. డైరెక్టర్లు వెంకటయ్య, భూపతిరాజు, యాదవరెడ్డి, బాద్రాజ్, శేఖర్, యాదయ్య, రాంచంద్రయ్య తదితరులున్నారు.

## గద్దర్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

**డిప్యూటీ సిఎం భట్టికి వినతి**

**మందమర్రి టౌన్, విశాల భారతి:** ప్రజా యుద్ధ నౌక ప్రజాకవి గాయకులు గద్దరన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలని కొరుతు సోమవారం హైదరాబాద్ లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టీ విక్రమార్కకు ఆయన నివాసంలో మందమర్రి వాస్తవ్యులు తెలంగాణ ధూమ్ ధాం వ్యవస్థాపకులు జాతీయ కళాకారుడు అంతడుపుల నాగరాజు వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పదవి భాధ్యతలు చేపట్టిన బట్టి విక్రమార్కను మర్యాద పూర్వ కంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సన్మానించి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతు తాడిత పీడిత వర్గాల ప్రజల ఆశాజ్యోతి ప్రజా యుద్ధ నౌక, గాయకుడు, ప్రజా కవి గద్దరన్న తెలంగాణ విముక్తి కోసం అలుపెరుగని పోరాటం చేశాడని అన్నారు. దేశంలో, రాష్ట్రంలో సెక్యులర్ పార్టీ కావాలని తన చివరి శ్వాస వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావాలని గద్దరన్న తపించాడని అన్నారు. తన చివరి నినాదంగా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రజలకు పిలుపు నిచ్చారని అన్నారు. జనవరి 31 న గద్దరన్న 77 వ జయంతి ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం గద్దరన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలని కోరగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.





## బాధితుల కుటుంబానికి అండగా ఉంటాం

నారాయణఖేడ్, విశాల భారతి: నాగిల్ గిద్ద మండలం కారాముంగి లో ఇటీవల అస్వస్థకు గురైన బీజేపీ కార్యకర్త చరణ్ సింగ్ ను, సోయా కోత యంత్రం ప్రమాదంలో గాయపడ్డ బీరప్ప ను బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జెనవాడే సంగప్ప పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితుల కుటుంబానికి అండగా ఉంటామని సంగప్ప వారికి హామీ ఇచ్చారు. ఇటీవల అనారోగ్యం కారణంగా భార్యను కోల్పోయిన అమ్రేశ్ ను సంగప్ప పరామర్శించారు. సంగప్ప వెంట దిగంబర్ పాటిల్, శేషారావు దేశాయ్, గోపాల్ రెడ్డి, పట్నం మాణిక్, సతీష్, ఏక్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాముల వారిని దర్శించుకున్న సంగప్ప

**నారాయణఖేడ్, విశాల భారతి:** నాగిల్ గిద్ద మండలం కరస్ గుత్తిలో ఆంజనేయ సమేత శ్రీ రామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట వేడుక సందర్భంగా స్వామివారిని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి నారాయణఖేడ్ ఇన్చార్జి జనవాడే సంగప్ప దర్శించుకున్నారు. అయోధ్యలో భవ్య రామ మందిరం నిర్మాణం సందర్భంగా కరస్ గుత్తిలో స్వామివారి విగ్రహ ప్రతిష్ట నిర్వహించడం గొప్ప విషయమని ఆయన అన్నారు. ఈ నెల 22వ తేదీ వరకు ప్రతి గ్రామంలో ప్రతిరోజు శ్రీరాములవారి భజన, కీర్తనలు నిర్వహించుకోవాలని, ఆ రోజు లైవ్ లో రామ మందిర ప్రారంభోత్సవాన్ని వీక్షించాలని సంగప్ప కోరారు. 500 ఏళ్ల హిందువుల కల సాకారం అవుతోందని, మనం అందరం భవ్య రామ మందిరాన్ని దర్శనం చేసుకునే భాగ్యం కలగడం మన అదృష్టం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లక్ష్మణ్ జైశ్వాల్, ధనాజీ, పట్నం మాణిక్, సతీష్, గోపాల్ రెడ్డి, ఏక్నాథ్ తదితరులు పాల్గొన్నారు.





## శబరి గిరీషుని దర్శనానికి అయ్యప్ప స్వాములు

**చిగురుమామిడి,విశాల భారతి:** మండలంలోని అయ్యప్ప స్వాములు సోమవారం ఇడుముడులతో స్థానిక సుందరగిరి కోర మీసాల శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయము నుండి స్వామియే శరణం అయ్యప్ప అంటూ శరణు ఘోషతో కన్నె స్వాములతో కలిసి శబరిమాలకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తప్పకుండా నవంబర్లో అయ్యప్ప దీక్ష తీసుకున్న స్వాములం అందరం కలిసి ఆ శబరిసిన చూడడానికి తరలి వెళుతున్నట్లు తెలిపారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటు చేసుకున్న అయ్యప్ప స్వామి వారి సన్నిధానంలో స్వామికి గురు స్వామి శేషం నరసింహాచార్యుల ఆధ్వర్యంలో గణపతి స్వామికి, సుబ్రహ్మణ్య స్వామికి, అలాగే అయ్యప్ప స్వామికి, ప్రత్యేక పూజలు ఆచరించి ఇరుముడి కట్టి తలపై దాల్చి శబరిమాలే వెళుతున్నట్లు తెలిపారు. ఈ శబరిమల వెళుతున్న వారిలో గురుస్వాములు ప్రేమ్ కుమార్, గోగోరి సంపత్ రెడ్డి, బొల్లి శ్రీనివాస్, బుర్ర శ్రీనివాస్ గౌడ్,పెసరి సంతోష్ కుమార్, హనుమంతు రెడ్డి, మణికంఠ రెడ్డి, రాజు, సంపత్, సూర్య ప్రకాష్, తదితరులున్నారు.



## ఏ ఉద్యోగానికైనా బదిలీ తప్పనిసరి

**విధులు సక్రమంగా నిర్వహించినప్పుడే గుర్తింపు**

**చిగురుమామిడి, విశాల భారతి:** మండలంలోని ఇందుర్తి జెడ్పిహెచ్ఎస్ సక్సెస్ ప్రభుత్వ పాఠశాలలో గత కొన్ని సంవత్సరాలు విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడుకోలు సమావేశం సోమవారం పాఠశాల ఆవరణలో ప్రస్తుత ప్రధానోపాధ్యాయురాలు జయప్రభ అధ్యక్షతన నిర్వహించారు. ఐదు సంవత్సరాలు పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన లక్ష్మణరావు ఉపాధ్యాయురాలు సంగీత ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ముకుంద రెడ్డి, అక్రమ్ లు బదిలీపై వెళ్లగా ముఖ్యఅతిథిలుగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ అందే స్వరూప, ఎంపీటీసీ అందే స్వప్న ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామస్తులు పాఠశాలలో వీడుకోలు సమావేశంలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయు లను ఘనంగా శలువాళ్లతో సన్మానించి మెమొంటోలను అందజేసి వారి సేవలను కొనియాడారు. ఏ ఉద్యోగి అయినా బదిలీ తప్పనిసరి ఉంటుందని ఎక్కడ వెళ్లిన విధులు సక్రమంగా నిర్వహించినప్పుడే ఇలాంటి గుర్తింపు లభిస్తుంది అని చెప్పారు. ప్రస్తుతం పాఠశాలలో అన్ని వసతులు దాతల సహకారంతో ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం నూతనంగా పాఠశాలకు బదిలీపై వచ్చిన ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయులను సర్పంచ్, ఎంపీటీసీ స్కూల్ చైర్మన్ ఉస్మాన్ లక్ష్మి, చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ గాదె రఘునాథ్ రెడ్డి, ఉపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి, తిరుపతి, అరిఫ్, పవన్ ,రఘుపతి రెడ్డి, తదితరులు శాలువాలతో సన్మానించి స్వాగతం తెలిపారు. ఈ వీడుకోలు సమావేశంలో విద్యార్థినిలు పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



## నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తా

**ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**

**కోదాడ, విశాల భారతి:** కోదాడ కోర్టు నూతన భవన నిర్మాణానికి, న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు దేవబత్తిని నాగార్జున కోదాడ కోర్ట్ నందు నెలకొన్న ప్రధాన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించవలసిందిగా వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో కోదాడలో నాలుగు కోర్టుల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించే విధంగా కృషి చేస్తానని అదేవిధంగా కోదాడ కోర్టు నందు నెలకొన్న సమస్యలు న్యాయవాదుల సమస్యలను వీలైనంత తొందరగా పరిష్కరించేందుకు అహర్నిశలు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు దేవబత్తిని నాగార్జున, ఉపాధ్యక్షులు గాలి శ్రీనివాస్ నాయుడు, సెక్రటరీ శరత్ బాబు, జాయింట్ సెక్రటరీ సీతారామరాజు, కోశాధికారి పాషా, కల్చరల్ పవన్ కుమార్, గ్రంథాలయ సెక్రటరీ కరీం, సీనియర్ న్యాయవాదులు ఎస్ ఆర్ కె మూర్తి, చింతకుంట్ల లక్ష్మీ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మాఫియా ఆగడాలు అరికట్టాలి

- **ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే మద్యాన్ని అమ్మాలి**
- **ఎక్సైజ్ అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**
- **ఎస్సీ ఎస్టీ లాయర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ**



**భద్రాచలం, విశాలభారతి:** పట్టణంలోని మద్యం వ్యాపారస్తులు సిండికేట్ గా ఏర్పడి ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధిక ధరలకు అమ్ముతూ మద్యం ప్రియులను మోసం చేస్తున్నారని, ఎస్సీ ఎస్టీ లాయర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అవులూరి సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఓ ప్రకటనలో తెలుపుతూ.. కొన్ని బ్రాండ్లను అమ్మకుండా బెల్ట్ షాపులకు విక్రయిస్తున్నారని దాన్ని వెంటనే అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా భద్రాచలం టౌన్, లైసెన్స్ పొందిన మద్యం షాపుల నుండి మద్యాన్ని వివిధ గ్రామాల బెల్ షాపులకు విచ్చలవిడిగా విక్రయిస్తున్నారని ఆయన ఆవేదన చెందారు. ఎక్సైజ్ అధికారులు పట్టనట్టు వ్యవహరించడం పట్ల ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. నిబంధనలను పాటించాలని చెప్పవలసిన అధికారులే మద్యం వ్యాపారుల ఆగడాలకు వత్తాసు పలుకుతుంటే చట్టాలను ఎవరు కాపాడాలని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు స్పందించి నిబంధనలను పాటించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని లేదంటే దశలవారి ఉద్యమాలు కొనసాగిస్తామని ఆయన హెచ్చించారు.




## భూకబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**డిసిపి రాజేష్ చంద్ర**

**భువనగిరి,విశాలభారతి:** భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా డిసిపి రాజేష్ చంద్ర తెలిపారు. భువనగిరి పోలీస్ కార్యాలయంలో క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనరేట్ పరిధిలోని సిఐ, ఎస్ఐ లకు పలు సూచనలు చేయడం జరిగింది. అనంతరం డిసిపి మాట్లాడుతూ ఆస్తి నేరస్తులు భూకబ్జాదారుల పై ఉక్కు పాదం మోపాలని అలాంటి వారిపై పిడి యాక్ట్ నమోదు చేయాలని ఆస్తి నేరాలు చేసిన వారు రెండవసారి నేరం చేస్తే వారి బెయిల్ రద్దు చేపిస్తూ తిరిగి జైలుకు పంపేలా చర్యలు తీసుకోవాలని, మహిళలపై పిల్లలపై జరిగే నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి దోసెలను శిక్షించే విధంగా పనిచేయాలన్నారు. పెండింగ్లో ఉన్న పాత కేసులను త్వరగా ఇన్వెస్టిగేషన్ చేయాలని రూరల్ ఏరియాలలో డయల్ 100 పై స్పందనను వేగవంతం చేయాలని తెలిపారు. నేరస్తులకు వారి నేరాలపై పూర్తి దర్యాప్తు చేసి కోర్టులో శిక్ష పడేలా చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఏసీపీలు సిఐలు ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.



## కోఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఎంఎస్ఎంఈ కోసం స్థలం కేటాయించాలి

**బండి రమేష్ ని కలిసిన వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు**

**విశాలభారతి,కూకట్ పల్లి:** బాలనగర్ నరసాపూర్ చౌరస్తా లో ఉన్న కోఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఎం ఎస్ ఎం ఈ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సోమవారం కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. తమ కోసం స్థలాన్ని కేటాయించాలని,ఈ విషయంపై సమగ్రంగా చర్చించి తదుపరి చర్యలు తీసుకుంటామని వివరించారు. సానుకూలంగా స్పందించారు త్వరలోనే ఇట్టి విషయంపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని చెప్పడం జరిగింది కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు నర్సింగ్ రావు గౌడ్ సెక్రటరీ సురేంద్ర బాబు సభ్యులు మహేష్ అగర్వాల్ మధుసూదన్ దిలీప్ రమేష్ శంకర్ రెడ్డి పెద్దిరెడ్డి పురుషోత్తం రెడ్డి మహిళా కాంగ్రెస్ నాయకురాలు పుష్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

- **యస్.పి చందనా దీప్తి**
- **గ్రీవేన్స్ లో పలు ఫిర్యాదుల పరిశీలన**

**నల్లగొండ ,విశాలభారతి:** బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా అధికారులు పనిచేయాలని జిల్లా యస్.పి చందనా దీప్తి ఐపిఎస్ తెలిపారు.ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే గ్రీవెన్స్ డే లో యస్.పి పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 25 మంది అర్జీదారుల తో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా యస్.పి మాట్లాడుతూ భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారు లతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.



## పండుగకు ఊరికి వెళుతున్నరా..తస్మాత్ జాగ్రత్త

- **మా సూచనలు పాటించండి**
- **మేడిపల్లి సీఐ సైదులు**

**మేడిపల్లి,విశాలభారతి:** సంక్రాంతి పండుగకు ఊరికి వెళ్తే తస్మాత్ జాగ్రత్త కొన్ని సూచనలు పాటించాలని అని మేడిపల్లి సీఐ సైదులు తెలిపారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి ఏసీపీ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మేడిపల్లి లో కరపత్రం విడుదల చేసారు. ఆపై ఆటో ద్వారా కాలనీలలో ప్రజలకు అనౌన్స్మెంట్ చేసారు. వారు మాట్లాడుతూ ఇంటిలో విలువైన వసువులు, నగదు,పత్రాలు ఉంచవద్దని, ఇంటి ముందు తలుపు సెంట్రల్ లాక్ చేసి గొళ్ళెం పెట్టావద్దని, ఇంటి ముందు చెప్పులు ఉంచాలని, గేటుకు లోపల నుండి తాళం వేయాలని, ఇంట్లో ముందు గదిలో లైట్ వేయాలని,ఇంట్లో కాలనిలో సీసీ కామెరాలు ఏర్పాటు చేసుకోవాలని,నమ్మకమైన వారికీ చెప్పాలి, అలానే పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని, తాళం వేస్తే డోరుకు కర్టెన్ వేసి కవర్ చేయాలని సూచించారు.

## సంక్రాంతి ముగ్గుల పోటీలు

**విజేతలకు బహుమతులు అందించిన మేయర్ జక్కా వెంకట్ రెడ్డి**

**మేడిపల్లి,విశాలభారతి:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 24 డివిజన్ కార్పొరేటర్ ఏంపల్ల అనంత రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాల్లో భాగంగా మారుతీ నగర్ పార్క్ వద్ద నిర్వహించిన ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథిగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలు ముగ్గుల పోటీలలో ఉత్సాహంగా పాల్గొని అందమైన ముగ్గులు వేసి రంగులు నింపారు. పోటీల్లో ప్రతిభ చూపిన మహిళలకు బహుమతులు ప్రదానం చేశారు.



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily
మంగళవారం, 09.01.2024 హైదరాబాద్




# 'దేవర' గ్లింప్స్ విడుదల

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ లేటెస్ట్ భారీ చిత్రం 'దేవర'తో మాస్ అవతార్‌లో మరోసారి తన సత్తా చాటడానికి సిద్ధమవుతున్నారు. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. మరో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీ ఖాన్ కీలక పాత్రలో అలరించబోతున్నారు. డైరెక్టర్ కొరటాల శివ తెరకెక్కించబోతున్న ఈ చిత్రం రెండు భాగాలుగా రూపొందుతోంది. అందులో తొలి భాగం 'దేవర పార్ట్ 1' ప్రపంచ వ్యాప్తంగా ఏప్రిల్ 5న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్ రిలీజ్ అవుతోంది. 'దేవర' సినిమా కోసం తారక్ అభిమానులతో పాటు సినీ ప్రేక్షకులు, ట్రేడ్ వర్గాలు సైతం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి. ఆ ఎక్స్‌పెక్టేషన్స్‌ని దృష్టిలో పెట్టుకుని ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కిస్తోంది చిత్ర బృందం. ఈ నేపథ్యంలో మేకర్స్ సోమవారం ఈ సినిమా గ్లింప్స్‌ను విడుదల చేశారు. పాన్ ఇండియా భారీ బడ్జెట్ మూవీ గ్లింప్స్‌లోని సన్నివేశాలను చూస్తుంటే ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో రూపొందుతోందని తెలుస్తోంది. వీడియో గ్లింప్స్‌ను గమనిస్తే అందులో సముద్రం, ఓడలతో పాటు రక్తంతో నిండిన ప్రపంచాన్ని పరిచయం చేశారు. ఇంతకు ముందెన్నడూ చూడని మాస్ అవతార్‌లో 'దేవర'గా ఎన్టీఆర్ నటన, లుక్ చూస్తుంటే పులి గాండ్రిస్తున్నట్లే అనిపిస్తోంది. లుక్ ఎన్టీఆర్‌ను చూస్తుంటే వావ్ అనిపిస్తుంది. గ్లింప్స్‌లోని ప్రతీ ఫ్రేమ్ చూస్తుంటే కొరటాల శివ రూపొందించిన సరికొత్త భారీ ప్రపంచం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. గ్లింప్స్‌లో ఎంత భారీగా సినిమాను రూపొందిస్తున్నారనే విషయం స్పష్టమవుతుంది. అలాగే దేవర పాత్ర ఎలా ఉండబోతుందనేది అర్థమవుతుంది. ఎన్టీఆర్ తనదైన నటనతో, ప్రతీ భాషలో డైలాగ్‌ను ఆయన పలికిన తీరు చూస్తే వావ్ అనాల్సిందే. రక్తంతో తడిసిన డి ఆకారంలోని ఆయుధాన్ని ఎన్టీఆర్ శుభ్రం చేస్తూ, 'ఈ సముద్రం చేపల కంటే రక్తాన్నే ఎక్కువగా చూసింది అందుకనే దీన్ని ఎర్ర సముద్రం అంటారు' అంటూ ఆ సముద్రాన్ని ఎర్ర సముద్రం అని ఎందుకు పిలుస్తారోనని తన పవర్‌ఫుల్ వాయిస్‌తో చెప్పటం చూస్తుంటే గూజ్ బమ్స్ రావటం పక్కా.



# హనుమాన్ ఖచ్చితంగా సూపర్ డూపర్ హిట్ అవుతుంది

**: మెగా ప్రీ రిలీజ్ ఉత్సవ్ లో మెగాస్టార్ చిరంజీవి**

క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తున్న ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్ హీరో మూవీ 'హనుమాన్'. తేజ సజ్జ కథానాయకుడిగా నటించిన ఈ మాగ్నమ్ ఓపస్ టీజర్, పాటలు, ట్రైలర్ ట్రెమండస్ రెస్పాన్స్ తో గ్లోబల్ లెవల్ లో క్రేజ్ సంపాదించుకుంది. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పై కె నిరంజన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, శ్రీమతి చైతన్య సమర్పిస్తున్నారు. హనుమాన్ సంక్రాంతి కానుకగా జనవరి 12 ప్రపంచవ్యాప్తంగా చాలా గ్రాండ్ గా విడుదలౌతుంది. ఈ నేపథ్యంలో మెగా ప్రీ రిలీజ్ ఉత్సవ్ ని నిర్వహించారు. మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది. మెగా ప్రీ రిలీజ్ ఉత్సవ్ లో మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ.. చాలా ఉత్సాహంతో ఈ వేడుకకు విచ్చేసిన కళాభిమానులకు, మా అభిమానులకు, హనుమాన్ అభిమానులకు ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక నమస్కారాలు. ఈ వేడుకకు రావడానికి దోహద పడినవి నాలుగు కారణాలు. హనుమాన్ నా ఆరాధ్య దైవం, మా ఇలవేల్పు. ఆ స్వామి గురించి తెలిపే కథ ఈ హను మాన్. డైపర్లు వేసుకునే స్థాయి నుంచి డయాస్ లు ఎక్కే స్టేజ్ కి అంచలంచెలుగా ఎదుగుతున్న తేజ సజ్జ ఒక కారణం. ఈ చిత్రం ట్రైలర్ టీజర్ లో చాలా అద్భుతమైన ఫైన్‌నెస్ కనిపించింది. ఇవి చూసిన తర్వాత దర్శకుడు ప్రశాంత్ వర్మ గురించి అడిగి తెలుసుకున్నాను. ఖచ్చితంగా ఇది గొప్ప సినిమా అవుతుందని అనిపించింది. ఈ సినిమా వేడుకకు ముఖ్య అతిథిగా రావాలని కోరినప్పుడు ఖచ్చితంగా వస్తాను, అన్ని రకాలుగా నా ప్రోత్సాహం ఉంటుదని చెప్పడం జరిగింది. ఈ సినిమా కచ్చితంగా ప్రేక్షకుల ఆదరణ పొందుతుంది. ప్రశాంత్‌వర్మ విజన్, హీరో తేజ కష్టం వృథాపోవు. ఇది చాలా మంచి సీజన్. ఎన్ని సినిమాలు వచ్చినా సరే మన కంటెంట్ లో సత్తా వుంటే ఖచ్చితంగా ప్రేక్షకులు ఆదరిస్తారు. పెద్ద విజయం అందేలా చేస్తారు. అయోధ్య రామమందిర నిర్మాణం చరిత్రలో నిలిచిపోయే ఘట్టం. ఈ సమయంలో ఈ చిత్రం రావడం ఒక శుభపరిణామం. హను మాన్ చిత్రం ఆడినన్ని రోజులు వచ్చే కలెక్షన్స్ లో ప్రతి టికెట్ పై రూ.5 అయోధ్య రామమందిరానికి ఇవ్వాలని హనుమాన్ చిత్ర బృందం నిర్ణయం తీసుకుంది. ఇది చాలా గొప్ప నిర్ణయం. హనుమంతుని ఆశీస్సులు చిత్ర బృందానికి నిండుగా వుంటాయి. ఆ పుణ్యం దక్కుతుంది. అందరికీ వరమై ఈ చిత్రం విజయం సాధిస్తుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. జై హనుమాన్' అన్నారు.

# పండగ రోజు వస్తున్న సైంధవ్.. పండగే పండగ అన్నట్టుగా ఉంటుంది

**: గ్రాండ్ ప్రీరిలీజ్ ఈవెంట్ లో విక్టరీ వెంకటేష్**



విక్టరీ వెంకటేష్ 75 మైల్ స్టోన్, మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ 'సైంధవ్'. వెరీ ట్యాలెంటెడ్ డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల వస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలు, ట్రైలర్ ట్రెమండస్ రెస్పాన్స్ తో హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేశాయి. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత వెంకట్ బోయనపల్లి ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ చిత్రం జనవరి 13న గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో వైజాగ్ లో నిర్వహించిన 'సైంధవ్' ప్రీ రిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్ గా జరిగింది. ప్రీరిలీజ్ ఈవెంట్ లో విక్టరీ వెంకటేష్ మాట్లాడుతూ.. నా తొలి సినిమా నుంచీ వైజాగ్ తో అనుబంధం ఉంది. కలియుగ పాండవులు, సుందరకాండ, మల్లీశ్వరి. సీతమ్మ వాకిట్లో, గోపాలగోపాల ఇలా చాలా చిత్రాలు ఇక్కడ చిత్రీకరణ జరుపుకున్నాయి. 'సైంధవ్' చిత్రీకరణ కూడా చాలా రోజులు ఇక్కడే చేశాం. అభిమానులు, ప్రేక్షకులు నాపై చూపించిన ప్రేమకు ధన్యవాదాలు. కుటుంబంలోని ప్రతి ఒక్కరూ చూసేలా నా 75వ చిత్రంగా న్యూ ఏజ్ యాక్షన్, ఎమోషనల్ ఎంటర్ టైనర్ గా 'సైంధవ్'ని తీశాం. దర్శకుడు శైలేష్ అద్భుతంగా ప్రజంట్ చేశారు. మీకు నచ్చే యాక్షన్ చాలా కొత్తగా చేశాను. మంచి సినిమా ఇవ్వాలని అందరం కష్టపడి పని చేశాం. ఇది పండగ రోజు వస్తుంది. పండగే పండగ అన్నట్టుగా ఉంటుంది. జనవరి 13న మీ ముందుకు వస్తోంది. బ్రహ్మాండంగా వుంటుంది. తప్పకుండా చూడండి. ఈ సినిమాలో పని చేసిన అందరికీ పేరుపేరునా మనస్ఫూర్తిగా థాంక్స్. ఈ సినిమాకి హీరో సారా పాపే. చాలా అద్భుతంగా నటించింది. అందరికీ హ్యాపీ న్యూ ఇయర్, హ్యాపీ సంక్రాంతి. జనవరి 13. మీరంతా రావాలి. సినిమా చూడాలి' అని కోరారు

# బెల్లంకొండ కోసం లేడీ విలన్!



బెల్లంకొండ సాయిశ్రీనివాస్ హీరోగా సాగర్ .కె. చంద్ర దర్శకత్వంలో `టైసన్ నాయుడు` అనే సినిమా తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. `భీమ్లా నాయక్` తర్వాత సాగర్ కె. డైరెక్ట్ చేస్తున్న చిత్రమిదే. ఆ హిట్ తర్వాత సాగర్ స్టార్ డైరెక్టర్ల జాబితాలో చేరుతాడు? అంచనాలు తెరపైకి వచ్చాయిగానీ అది సాధ్యప డలేదు. క్రెడిట్ అంతా త్రివిక్రమ్ కి చెందనడంతో? సాగర్ పనితనం కిల్ అయినట్లు అయింది. దీంతో సాగర్ చంద్ర తన మార్క్ కంటెంట్ తోనే హీరోల్ని తయారు చేస్తానని సాయి శ్రీనివాస్ ని రెడీ చేస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా సెట్స్ లో ఉంది. తాజాగా ఈ సినిమాలో ఓ కీలక పాత్ర కోసం ప్రగ్యా జైశ్వాల్ ని ఎంపిక చేసారని సమచారం. ఇందులో అమ్మడు నెగిటివ్ షెడ్ ఉన్న పాత్ర పోషిస్తుందని అంటున్నారు. మరికొంత మంది విలనీగానే చూపించబోతున్నారని వినిపిస్తుంది. మరి అమ్మడు విలనీగా కనిపిస్తుందా? కేవలం కాసేపు కనిపించే నెగిటివ్ పాత్ర? అన్నది క్లారిటీ రావాలి. ఇదే నిజమైతే ప్రగ్యాజైశ్వాల్ సెకెండ్ ఇన్నింగ్స్ ప్రారంభించింది అనుకోవచ్చు. హీరోయిన్ గా రాణిం చాలని ఎంతో ఆశపడింది. కొన్ని అవకాశాలు బాగానే సద్వినియోగం చేసుకుంది. ఖాతాలో విజయాలు నమోద య్యాయి. కానీ ఎందుకో అమ్మడి కెరీర్ ఆశించిన విధంగా సాగలేదు. అవకాశాల పరంగా వెనుకబడింది. సెకెండ్ లీడ్స్ కే చాలా కాలం పరిమితం కావాల్సి వచ్చింది. ఇప్పడా ఛాన్సులు కూడా లేకపోవడంతో కొత్త టర్నింగ్ తీసుకున్నట్లు తెలుస్తోంది. మరి ఇందులో నిజమెంత అన్నది ప్రగ్యా ధృవీకరించాల్సి ఉంది. ఈ చిత్రాన్ని వినూత్నమైన యాక్షన్ ఎంటర్ టైనర్ గా తెరకెక్కిస్తున్నారు. ఇందులో బెల్లంకొండ పోలీస్ శక్తివంతమైన అధికారి పాత్ర పోషిస్తున్నాడు. ప్రగ్యా గతంలో సాయి శ్రీనివాస్ హీరోగా నటించిన `జయ జానకి నాయకి` లో ఆడిపాడిన సంగతి తెలిసిందే.

# 'నా సామిరంగ'.. 'ప్రెసిడెంటు గారి పెళ్ళాం' అంతటి ఘన విజయం సాధిస్తుంది

**ఎంఎం కీరవాణి**



ఆ కింగ్ నాగార్జున అక్కినేని హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'నా సామిరంగ'. ప్రముఖ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని దర్శకునిగా పరిచయం అవుతున్న ఈ చిత్రం అందరినీ ఆకట్టుకునే ప్రమోషనల్ కంటెంట్ తో హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేస్తోంది. ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి స్వరపరిచిన పాటలు చార్ట్ బస్టర్ హిట్స్ గా అలరిస్తున్నాయి. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్‌పై శ్రీనివాస చిట్టూరి హై బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నా సామిరంగ సంక్రాంతి కానుకగా జనవరి 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ విడుదల కానుంది. ఈ నేపథ్యంలో సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి విలేకరుల సమావేశం లో చిత్ర విశేషాల్ని పంచుకున్నారు. నేను మొదటి నుంచి సెలక్టివ్ గానే సినిమాలు చేస్తున్నాను. దీనిని అందరూ అంగీకరిస్తారు. ఒక సినిమాకి హైప్ అనేది రిలీజ్ అయ్యే పాటల ద్వారా వస్తుంది. ఆస్కార్ అనేది ఒక సినిమా సక్సెస్ కి కొంచెం కూడా పని చేయదని భావిస్తాను. నా వరకూ బాగా వర్క్ చేయాలి. డైరెక్టర్ బాగా తీయాలి. అది జనాలకి కనెక్ట్ కావాలి. నాగార్జున గారితో పని చేయడం నాకు అలవాటైన విద్య. మా కాంబినేషన్ ఎప్పుడూ విజయం సాధిస్తూ వచ్చింది. ఈ సినిమా కూడా మంచి విజయం సాధిస్తుందనే నమ్మకం వుంది. కొత్త దర్శకుడు బిన్నీ ఈ సినిమాతో పరిచయం అవుతున్నాడు. కొత్త దర్శకులు ఎలాగైనా నిరూపించుకోవాలనే కసితో పని చేస్తారు. అలాంటి కొత్త దర్శకులతో పని చేయడం ఆసక్తిగా వుంటుంది. ప్రెసిడెంటు గారి పెళ్ళాం ఎంతటి ఘన విజయం సాధించిందో నా సామిరంగ కూడా అలాంటి విజయం అందుకుంటుంది. ప్రెసిడెంటు గారి పెళ్ళాం విలేజ్ నేపథ్యం వున్న సినిమా. ఇది కూడా అంతే. అందులో ఎన్ని రకాల వినోదాత్మకమైన అంశాలు ఉంటాయో ఇందులో కూడా అన్నీ వుంటాయి. ఇది మరో ప్రెసిడెంటు గారి పెళ్ళాం అవుతుందని ఆశిస్తున్నాను. 'నా సామిరంగ' నాగార్జున గారికి యాప్ట్ టైటిల్. తెలుగు సాంప్రదాయం, మన కట్టుబాట్లు, నేటివిటీ, సంక్రాంతి పండగ కళ ఉట్టిపడేలా ఈ చిత్రాన్ని రూపొందించారు. సంగీతం కూడా ఫ్రెష్ గా వుంటుంది. ఈ చిత్రానికి సింగిల్ కార్డ్ చంద్రబోస్ గారే. అయితే అన్నం తిన్నప్పుడు కొంచెం పచ్చడి నంచుకుంటాం. అలా అని పచ్చడి తిన్నామని ప్రత్యేకంగా చెప్పం కదా.(నవ్వుతూ). ఇదీ అంతే. నేను ప్రొఫెషినల్ లిరిక్ రైటర్ ని కాదు. ఎవరైన వచ్చి రాయమని అడిగినా రాయను. కానీ రిరీకార్డింగ్ చేసినప్పుడు ఒక సందర్భం పుడుతుంది. అలాంటి సందర్భంలో నుంచి ఆలోచన వస్తుంది. సందర్భం వచ్చింది కాబట్టి రాశాను. అవసరమైతేనే రాస్తాను. దర్శకుడు విజయ్ బిన్నీ చాలా త్వరగా నిర్ణయాలు తీసుకుంటారు. దాని వలనే ఎక్కడా క్యాలిటీ తగ్గకుండా త్వరగా ఈ సినిమా తీయగలిగాడు. క్యాలిటీ తగ్గకుండా తొందరగా సినిమా తీయడం తన ప్రధాన బలం అని భావిస్తున్నాను. తను డ్యాన్స్ మాస్టర్ కాబట్టి ప్రతి పాట డ్యాన్స్ కోణంలో అలోచించడం సహజం. కానీ దానికి భిన్నంగా ఇందులో చాలా మంచి మూడు మెలోడీస్ చేయించారు. తను పరిపక్వత వున్న దర్శకుడనిపించింది. పాట వైరల్ అవ్వడం అనేది మన చేతిలో లేదు. ఒకప్పుడు పాట హిట్ అయ్యిందా లేదా తెలుసుకోవాలంటే ఏదైనా పెళ్లికి వెళ్లి.. అక్కడ బ్యాండ్ లో ఆ పాట ప్లే చేస్తున్నారా లేదా అన్నదాని బట్టి తెలుసుకునే వాళ్ళం. ఇప్పుడు వ్యూస్ ని బట్టి తెలుస్తోంది. నిజాయితీగా పని చేయడం మాత్రమే మన చేతిలో వుంది. వైరల్ అనేది మన చేతిలో లేదు.

# ఉపేంద్ర #యూఐదిమూవీ ఫస్ట్ లుక్ టీజర్



కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర స్వీయ దర్శకత్వం వహిస్తున్న తన తాజా చిత్రం #యూఐ ది మూవీ యూనిక్ టీజర్‌తో అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ చిత్రానికి లహరి ఫిల్మ్స్, జి మనోహరన్ & వీనస్ ఎంటర్‌టైనర్స్, కెపీ శ్రీకాంత్ నిర్మాతలుగా, నవీన్ మనోహరన్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. తన విలక్షణమైన స్టోరీ టెల్లింగ్ తో ప్రసిద్ధి చెందిన ఉపేంద్ర ఈ సినిమా ఫస్ట్ లుక్ టీజర్‌తో ముందుకు వచ్చారు. బర్త్ డే గింప్స్ ద్వారా తన క్రియేటివ్ విజన్ ప్రదర్శించిన ఆయన వీక్షకులను ఫాంటసీ ప్రపంచ లోకి తీసుకెళ్ళారు. ఏస్ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ గారు ఈ కార్యక్రమానికి అతిథి గా హాజరు అయ్యారు. "ఎటు చూసిన చీకటి. దాన్నుంచి తప్పించుకోవడం ఎలా?" అని ఉపేంద్ర వాయిస్‌తో టీజర్ ఓపెన్‌గా.. సినిమా కోసం నిర్మించిన వరల్డ్ అద్భుతంగా అనిపిస్తూ ఆసక్తిని పెంచింది. చివరగా, ఎద్దుపై హీరోయిక్ ఎంట్రీ ఇచ్చిన ఉపేంద్ర... ఇందులో ఎలాంటి వీరోచిత పాత్ర పోషిస్తున్నారో తెలియజేస్తుంది. గ్రాండ్ విజువల్స్, ప్రపంచ స్థాయి VFX, ఆకట్టుకునే సంగీతం సరికొత్త అనుభూతిని అందిస్తాయి.

# నిర్మాత రూపంలో.. మరో యువ ప్రతిభాశాలి



కళా రంగం ఈ నూతన సంవత్సరంలో మరో యువ నటుడిని అక్కున చేర్చుకోనుంది. బెంగుళూర్ లో గత దశాబ్ద కాలం నుంచి రియల్ ఎస్టేట్ రంగంలో రాణించి, యువ పారిశ్రామిక వేత్తగా ప్రశంసలు పొందారు కె. దేవానంద్. పారిశ్రామిక వేత్తగా అంచ లంచెలుగా ఎదిగిన దేవానంద్ లోని కళాకారుడు రీసెంట్ గా సినీరంగం వైపు అడుగులు వేశాడు. ప్రస్తుతం ఎస్. ఎస్. ఎం. జి ప్రొడక్షన్ పతాకాన్ని స్థాపించి ముఖేష్ గౌడ, ప్రియాంక శర్మ, జంటగా రుద్ర దర్శకత్వం లో "గీతా శంకరం" చిత్రాన్ని నిర్మిస్తున్నారు దేవానంద్. ఆ చిత్రాన్ని నిర్మించడమే కాకుండా , ఆ చిత్రంలో ఓ కీలక పాత్రలో నటిస్తున్నారు దేవానంద్. ఈ సందర్భగా దేవానంద్ మాట్లాడుతూ " పారిశ్రామిక వేత్తగా స్థిరపడ్డాక చిత్ర సీమ వైపు అడుగులు వేశాను. ప్రస్తుతం గీతా శంకరం 'సినిమాను నిర్మిస్తున్న. గీతా శంకరం డిఫరెంట్ లవ్ స్టోరీ.కొంత టాకీ తో పాటు అల్ల్యుమినియం ఫ్యాక్టరీ లో ఓ ఐటెం సాంగ్ ను చిత్రీకరించాం. ఈ మంత్ టాకీ పార్ట్ పూర్తి చేయనున్నాం. మా చిత్రం లోని నటీనటులు అధ్భుతంగా సహకరిస్తున్నారు. మా డి ఓ పి శ్యామ్ & టీమ్ అధ్భుతమైన కెమెరా పనితనం కనబర్చారు. అలాగే మా సంగీత దర్శకుడు అబు గారు అద్భుత మైన పాటలను సమకూర్చారు. ఈ చిత్రం ద్వారా పాత, కొత్త నటీనటులను పరిచయం చేస్తున్నాం. కొత్త టెక్నీషియన్ లను ఎంకరేజ్ చేస్తున్నాం. అలాగే ఈ చిత్రంలో ఓ కీలక పాత్రలో నేను నటిస్తున్నాను. అలాగే ఫ్యూచర్ లొ కమర్షియల్ చిత్రాలు చేస్తూనే , సమాజానికి మంచి చేసే చిత్రాలు రూపొందిస్తూ, కొత్తవారిని ఎంకరేజ్ చేయాలనుకుంటున్నాను . అలాగే సినీ పరిశ్రమ లో మంచి క్యారెక్టర్స్ చేస్తూ, మంచి నటుడిగా, మంచి చిత్రాలు నిర్మిస్తూ ఉత్తమ నిర్మాతగా ఎదగాలని, ఆకాంక్షిస్తున్నాను. అని అన్నారు.

# సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌లో డైరెక్టర్ వి యశస్వి సినిమా



ప్రతిభ గల కళాకారులను, సాంకేతిక నిపుణులను ప్రోత్సహించడంలో క్రియేటివ్ జీనియస్ దర్శకుడు సుకుమార్ ఎల్లప్పుడూ ముందు వరుసలో వుంటారు. ఆయన దగ్గర దర్శకత్వ శాఖలో పనిచేసి తొలిచిత్రంతోనే బ్లాక్‌బస్టర్ విజయాలు అందుకున్న దర్శకులు కొందరైతే, ఆయనను తమ గురువుగా భావించి ఏకలవ్య శిష్యులుగా మారిపోయి సినిమాలు తెరకెక్కించే దర్శకులు మరికొందరు వున్నారు. అలా ఏకలవ్య శిష్యుడి జాబితాలో వుంటారు దర్శకుడు యశస్వి వి దీపక్ సరోజ్ హీరోగా యశస్వి సిద్ధార్థ్ రాయ్ పేరుతో ఓ వైవిధ్యమైన ప్రేమకథా చిత్రాన్ని రూపొందించాడు. త్వరలోనే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా సిద్దార్థ్ రాయ్ చిత్రం విషయంలో యశ్వసి ప్రతిభను చూసి ఎంతో ఇంప్రెస్ అయ్యారు దర్శకుడు సుకుమార్. అందుకే సుకుమార్ తన సొంత నిర్మాణ సంస్థ అయిన సుకుమార్ రైటింగ్స్ సంస్థలో యశస్వి తదుపరి చిత్రం చేసే అవకాశం ఇచ్చారు. ఇప్పటికే సుకుమార్ రైటింగ్స్‌లో పలు బ్లాక్‌బస్టర్ చిత్రాలు నిర్మించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం సుకుమార్ రైటింగ్స్ సంస్థ పలు అగ్ర నిర్మాణ సంస్థలతో కలిసి పాన్ ఇండియా చిత్రాలతో పాటు విభిన్నమైన, వైవిధ్యమైన చిత్రాలను నిర్మిస్తున్న సంగతి తెలిసిందే.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.